జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



**WANTED**

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528



కృష్ణ | బుధవారం 15 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :182 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: ఆషాఢ స్నానారంభం, వారాహి నవరాత్రారంభం సూర్యోదయం: 5:34 । సూర్యాస్తమయం: 6:32 , చంద్రోదయం: 6:13 । చంద్రాస్తమయం: 7:35 తిథి: శుద్ధ పాడ్యమి మ. 1:48 వరకు, తదుపరి విదియ నక్షత్రం: పుష్యమి రా. 12:50 వరకు, తదుపరి ఆశ్లేష, యోగం: వజ్రం ఉ. 11:07 వరకు, తదుపరి సిద్ధి కరణం: బవ మ. 1:48 వరకు, తదుపరి బాలువ రా. 12:46 వరకు, తదుపరి కౌలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## కాపు ఉద్యమ నేత ముద్రగడ ఇకలేరు



- సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత
- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన నేత
- కాపు ఉద్యమ నేతగా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత, కాపు ఉద్యమ సారథి ముద్రగడ పద్మనాభం (73) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన - మిగతా 3లో




## ఏఐ ఉపయోగించండి... సైబర్ భద్రత పటిష్ఠం చేయండి

- బ్యాంకులకు ఆర్బీఐ కీలక సూచన
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల సీఈవోలతో ఆర్బీఐ గవర్నర్ సమావేశం
- ఏఐ, సైబర్ సెక్యూరిటీపై దృష్టి పెట్టాలని బ్యాంకులకు కీలక సూచన
- వినియోగదారులే కేంద్రంగా సేవలు అందించాలని దిశానిర్దేశం
- సీబీడీసీ, యూఎల్ఐ, నకిలీ నోట్ల గుర్తింపు వంటి అంశాలపై చర్చ

# అధికారులు నాలుగు గోడలు దాటి వెళ్లాలి

- అప్పుడే ప్రజా సమస్యలు తెలుస్తాయి
- ‘2019--2024 మధ్య అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం!
- ఇక నుంచి ప్రతీ నెలా... ఆర్థిక నివేదికలు విడుదల
- అర్జీల పరిష్కారం, క్షేత్ర స్థాయి పర్యటనలు తప్పనిసరి
- మంత్రులు, కార్యదర్శుల సమావేశంలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలోనూ పర్యటించాలి. ప్రజల సమస్యలు, వాస్తవాలు తెలియాలంటే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందే. వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలి అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సచివాలయంలో మంగళవారం మంత్రులు, కార్యదర్శులు, విభాగాధిపతులతో ఎంఈఆర్‌పై నిర్వహించిన సమావేశంలో సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. డేటా డ్రివెన్ గవర్నెన్సుతో రియల్ టైమ్ రిజల్ట్స్ సాధించాలి. డేటా డ్రివెన్ గవర్నెన్సు ఆధారంగా పాలనను మరింత సులభతరం చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం అన్నారు. దీని కోసం దేశంలోనే మొదటిసారిగా మంత్లీ ఎకనామిక్ రిపోర్టుల ద్వారా వృద్ధిని సమీక్షించుకుంటున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ నెలా... నెలవారీ - మిగతా 3లో



## ఉక్రెయిన్‌పై అణుదాడిని ఆపిన మోదీ

- పోలండ్ మంత్రి ఆసక్తికర వ్యాఖ్యలు
- ఉక్రెయిన్‌పై అణుదాడిని ప్రధాని మోదీ నివారించారన్న పోలండ్ మంత్రి
- రష్యాతో భారత్‌కు ఉన్న సంబంధాలే ఇందుకు కారణమని వ్యాఖ్య
- మోదీ చెప్పే మాటలను పుతిన్ శ్రద్ధగా వింటారని వ్యాఖ్య
- 2022 చివర్లో అణుయుద్ధ భయాలు పెరిగిన వేళ ఈ పరిణామం

## హర్మూజ్ జలసంధిపై ట్రంప్ యూటర్న్

- 20 శాతం టోల్ ప్రతిపాదన వెనక్కి!
- హర్మూజ్ జలసంధిలో కార్గోపై 20 శాతం సుంకం ప్రతిపాదనను ఉపసంహరించుకున్న ట్రంప్
- సుంకానికి బదులుగా గల్ఫ్ దేశాలతో వాణిజ్య, పెట్టుబడి ఒప్పందాలు కుదుర్చుకుంటామని వెల్లడి
- ఈ ఒప్పందాల వల్ల అమెరికాలో లక్షల ఉద్యోగాలు వస్తాయని ట్రంప్ ప్రకటన
- ఒక్కరోజు ముందే హర్మూజ్ భద్రతకు తాము డబ్బు వసూలు చేస్తామని ట్రంప్ ప్రకటన
- ఇరాన్‌తో ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న పరిణామం

# ప్రభుత్వ నిర్లక్ష్యమే మత్స్యకారుల ప్రాణాలు బలిగొంది



- బాధిత కుటుంబాలకు రూ.1 కోటి పరిహారం ఇవ్వాలి
- బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం
- ప్రమాదంలో నష్టపోయిన బోటుకు బదులుగా కొత్త బోటును ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్
- మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి

**విశాఖపట్నం**

విశాఖ బోటు ప్రమాదంలో మత్స్యకారులు ప్రాణాలు కోల్పోవడానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోపించారు. ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలను మంగళవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.1 కోటి చొప్పున పరిహారం, ప్రమాదంలో నష్టపోయిన బోటుకు బదులుగా కొత్త బోటును ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకు వైయస్ఆర్‌సీపీ అండగా ఉంటుందని, వారి తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ఘటనపట్ల కుటుంబ సభ్యులు ఫిషరీస్ శాఖ, మెరైన్ పోలీసు, జిల్లా యంత్రాంగానికి వరుసగా సమాచారం అందించినప్పటికీ, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోలేదన్నారు. సమన్వయంతో సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి ఉంటే మరింత మంది ప్రాణాలు దక్కేవని - మిగతా 3లో



## వాణిజ్య నౌకలపై దాడులు ఆగిపోవాలి

- హర్మూజ్‌లో దాడులపై భారత్ సీరియస్
- పశ్చియాసియాలో మళ్లీ ముదురుతున్న యుద్ధం
- హర్మూజ్‌లో ప్రయాణిస్తున్న యూఏఈకి చెందిన రెండు నౌకలపై ఇరాన్ దాడి
- ఈ ఘటనలో ఒక భారతీయ నావికుడు మరణం
- ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేసిన భారత్

## కోర్టునే తప్పుదోవ పట్టిస్తారా?

- ఇది అహంకారం కాకపోతే మరేంటి?”
- ఇన్‌ఫ్లూయెన్సర్లపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
- ‘దివ్యాంగులపై జోకులు, కోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనలు
- ఇది అహంకారం కాకపోతే ఇంకేంటి
- సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్‌పై సుప్రీంకోర్టు ఫైర్

# సర్ గడువు పొడిగింపు




- ఈనెల 24 వరకు ఇంటింటి సర్వే కార్యక్రమం
- ఓటర్ల జాబితా సవరణకు 10 రోజులు గడువు పొడిగింపు
- ఎస్ఐఆర్ కార్యక్రమానికి గడువు పొడిగించిన ఎన్నికల సంఘం
- ఈనెల 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ
- ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి భారత ఎన్నికల సంఘం గడువును పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఎన్నికల సంఘం అండర్ సెక్రటరీ సందీప్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని జులై 24 వరకు కొనసాగించనున్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను కూడా జులై 24లోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఓటర్ల ముసాయిదా జాబితాను జులై 31న - మిగతా 3లో

# సీఎస్ఐ బెస్ట్ ఇంజినీరింగ్ స్టూడెంట్ బ్రాంచ్ అవార్డు 2025-26 అందుకున్న శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల



**రాయచోటి జూలై 14 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రాయచోటిలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్) మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా (సిఎస్ఐ) హైదరాబాద్ చాప్టర్ అందించే ప్రతిష్ఠాత్మక సిఎస్ఐ బెస్ట్ ఇంజనీరింగ్ స్టూడెంట్ బ్రాంచ్ అవార్డు 2025–26"లిలిను శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ దక్కించుకుంది. హైదరాబాద్‌లో నిర్వహించిన ఇన్స్టిట్యూషన్ ఆఫ్ అవార్డ్స్ కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కె.పి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ, "విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు పరిశోధన, ఆవిష్కరణలు, నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో కళాశాల నిరంతరం కృషి చేస్తోంది. జాతీయ స్థాయిలో లభించిన ఈ గుర్తింపు మా విద్యాసంస్థ నాణ్యమైన విద్యకు నిదర్శనం. ఈ విజయానికి కృషి చేసిన సీఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ సభ్యులు, అధ్యాపక బృందం, విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు" అని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ, "విద్యార్థులకు తరగతి గది బోధనతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా సాంకేతిక కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్లు, హ్యాకథాన్‌లు నిర్వహించడం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైంది. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి విజయాలను సాధించేలా కళాశాల ముందుకు సాగుతుంది" అని తెలిపారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ, "సీఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సాంకేతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొనడం, అధ్యాపకులు సమర్థవంతమైన మార్గదర్శకత్వం అందించడం వల్లే ఈ అవార్డు లభించింది. ఇది ప్రతి విద్యార్థికి మరింత స్ఫూర్తినిచ్చే విజయంగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు. అధ్యాపకులు మాట్లాడుతూ, "విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. సీఎస్ఐ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ నుంచి లభించిన ఈ అవార్డు మా బాధ్యతను మరింత పెంచింది. రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో విజయాలను సాధించేందుకు కృషి చేస్తాము" అని తెలిపారు. ఈ సందర్భంగా సీఎస్ఐ హైదరాబాద్ చాప్టర్‌కు కళాశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలియజేసింది. అలాగే ఈ ఘనత సాధించిన ఎస్ఎస్ఐటిఎస్ సిఎస్ఐ స్టూడెంట్ బ్రాంచ్ కోఆర్డినేటర్లు, అధ్యాపకులు, విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, ఇదే స్ఫూర్తితో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బోర్ల కింద వరి,మొక్కజొన్న సాగు చేయకండి

## – ఏవో అమర్నాథ్ రెడ్డి



**దువ్వూరు,జులై14 ( ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని ఇడమడక గ్రామంలో ఏవో అమర్నాథ్ రెడ్డి మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఎలినో ప్రభావం వల్ల వర్షపాతం తక్కువగా నమోదయ అవకాశం ఉందని.కావున తక్కువ నీటి అవసరమైన పంటలు అనగా మినుము పెసర జొన్న సాగు చేయాలనీ తెలిపారు.బోర్ల కింద వరి మరియు మొక్కజొన్న సాగు చేయొద్దని తెలియజేశారు.ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువులు అనగా యూరియా మరియు డిఏపి పంపిణీ చేయడం జరుగుతుందని. దీనిపైన రైతులకు అవగాహనకల్పించారు.వాతావరణ ఆధారిత బీమా జులై 15 ఆఖరి తారీకు అని అరటి చీని వేరుశనగ పత్తి పంటలు వాతావరణ ఆధారిత భీమా పంటల పరిధిలోకి వస్తాయని దిగుబడి ఆధారిత పంటల బీమాలోకి వరి, మినుము,పసుపు, , మరియు ఉల్లి పంటలు వస్తాయని జులై 31 వ తారీకు ఆఖరి తేదీ అని నమోదు చేసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ వ్యవసాయ సహాయకురాలు మమత,రైతులు పాల్గొన్నారు.

# గురువులకు ఘన సన్మానం



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పెద్దవడుగూరు మండలానికి గర్వకారణమైన విద్యార్థిని కె. జయశ్రీకి అభినందనలు గురువులకు ఘన సన్మానం అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థిని కె. జయశ్రీ (తండ్రి: ఆచారి) 2025 2026 ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి మండలానికే గర్వకారణంగా నిలిచింది. ఈ అరుదైన విజయాన్ని గుర్తిస్తూ, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న విద్యార్థిని కె. జయశ్రీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని తండ్రి ఆచారి ని శాలువాతో ఘనంగా సన్మానించి కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. అదేవిధంగా, జయశ్రీని రాష్ట్ర స్థాయి ప్రతిభావంతురాలిగా తీర్చిదిద్దిన గురువులను సత్కరించారు. "గురువు లేకపోతే విద్య లేదు; విద్యతోనే ఉన్నత విజయాలు సాధ్యమవుతాయి" అనే సందేశంతో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉషా మేడం, ౦ఆ రాఘవేంద్రప్ప , ఎంఈఓలు గురు ప్రసాద్ రాముడు సార్ ని సాకే గోవింద్ చేతుల మీదుగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుగొండ చంద్రయ్య గుత్తి మార్కెట్ శీన మిడుతూరు రామకృష్ణ విద్యార్థుల విజయాలను ప్రోత్సహించడం, గురువుల సేవలను గుర్తించి గౌరవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

జాగ్రత్తలపై సూచనలు చేశారు. రైతులతో నేరుగా మాట్లాడి వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ.. ఈ ఏడాది తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా నమోదవుతోందన్నారు. దీంతో కృష్ణా, గోదావరి ఆయకట్టు ప్రాంతాల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా రైతులు పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించి రైతులకు సరైన సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ, భూగర్భ జలాల శాఖ, భారత వాతావరణ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వాలని చెప్పారు. వర్షపాతం తక్కువగా ఉన్నందున జొన్న, సజ్జ, కొర్ర, పెసర, మినుము, కంది వంటి తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని మంత్రి సూచించారు. అలాగే శాస్త్రవేత్తలు సూచించిన విధంగా తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే అధిక దిగుబడి పంట రకాలను ఎంచుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఐఐఎంఆర్ డైరెక్టర్ మాట్లాడుతూ కొర్ర, సజ్జ, జొన్న వంటి చిరుధాన్యాల సాగును పెంచాలని రైతులకు సూచించారు. భారత వాతావరణ శాఖ(ఐఎండీ) హైదరాబాద్ సంచాలకురాలు స్టెల్లా మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటివరకు సాధారణం కంటే 30 నుంచి 35 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదైందన్నారు. వచ్చే మూడు నెలల్లో కూడా తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు మాట్లాడుతూ ఎగువ రాష్ట్రాల్లో కూడా వర్షపాతం తక్కువగా ఉండటంతో కృష్ణా, గోదావరి నదుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉందన్నారు. అందువల్ల నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటలు సాగు చేయాలని సూచించారు. భూగర్భ జలాల శాఖ డైరెక్టర్ జిల్లాల వారీగా భూగర్భ జలాల పరిస్థితిని వివరించారు. రాబోయే రోజుల్లో నీటి మట్టం మరింత తగ్గే అవకాశం ఉన్నందున వరి, చెరకు వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.



## ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య.....

మృతి చెందిన నాగరాజు....



**చాగలమర్రి , జులై 14( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి పట్టణంలోని న్యూ బిల్డింగ్స్ కాలనీలో నివాసముంటున్న నాగరాజు (40) ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు ఎస్సై రాజారెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల న్యూ బిల్డింగ్స్ కాలనీకి చెందిన నాగరాజు గత కొంత కాలంగా అనారోగ్యం తో సతమతమవుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లోని కొక్కికి చీరతో ఉరేసుకున్నాడు. ఇది గమనించిన అతని బార్య వెంటనే చీరను కత్తరించి స్థానికుల సహాయంతో హుటాహుటీన కేరళ వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం ఆళ్ళగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ వివరించారు. మృతునికి భార్య,ఇద్దరు సంతానం కలరు.

## ఆక్వా రైతులకు అండగా అధినేత జగన్ పర్యటన: ఎంపీటీసీ సూరిబాబు

నేడు భీమవరం పర్యటన జయప్రదం చేయాలి



**పోడూరు, (ప్రజాజ్యోతి), - జులై -14 :** ఈనెల బుధవారం భీమవరంలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనతో ఆక్వా రైతులకు మేలు చేకూరుతుందని కవిటం ఎంపీటీసీ సభ్యుడు కుక్కల సూర్యనారాయణ (సూరిబాబు) మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆక్వా రైతుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి, ఆక్వా సాగులో మోయలేని ధరల భారం.. రొయ్య ధర పతనం వెరసి నష్టాల కొలిమిలో సతమతమవుతున్న రైతుల ఆక్రందన వినేందుకు, అండగా నిలిచేందుకు, ప్రభుత్వ వైఫల్యాలను ఎండకట్టేందుకు ఆయన పర్యటించనున్నారు. గోదావరి, కృష్ణా జిల్లాల రైతుల సమస్యలను నేరుగా ఆయన తెలుసుకుంటారన్నారు. ఆక్వా రైతుల సమస్యల ఘోష రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజా ప్రతినిధులకు వినబడలేదు అన్నారు. ప్రతిపక్ష నేతగా ప్రజల పక్షాన రైతుల సమస్యల పరిష్కార పోరాటానికి జిల్లాకు ఆయన పర్యటించనున్నారు. ప్రతి ఆక్వా రైతు పక్షాన రైతులతోపాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు...


కేక్ కట్ చేస్తున్న నాయకులు...



**చాగలమర్రి జులై 14 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలను నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో మండల కన్వీనర్ కుమార్ రెడ్డి, చక్రం అధినేత జిల్లా బేస్బాల్ సంఘం అధ్యక్షులు ముళ్ళ మొహమ్మద్ షబ్బీర్, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ ల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంగుల బింద్రారెడ్డిని 2029 లో ఎమ్మెల్యేగా చేసుకోవాలని 2029 వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పదవి చేపట్టాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. అలాగే ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకుంటూ నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యవర్గ సభ్యులు చుండూరు వెంకటరమణ, జిల్లా ప్రచార కార్యదర్శి గణేష్ రెడ్డి, భాష, బ్రహ్మం,ఖాదర్బాషా, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫీ,మండల యూత్ అధ్యక్షులు పెయింటర్ షరీఫ్, అబ్దుల్లా, ముల్లా గౌస్ పీర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెగిపడిన 25 కేవీ రైలు ఓవర్ హెడ్ విద్యుత్ వైర్లు

- పొందూరు రైల్వే స్టేషన్లో రెండవసారి పునరావృతమైన ఘటన
- పట్టాలపై నిలిపోయిన రైళ్లు
- ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు
- అప్రమత్తమైన అధికారులు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు రైల్వే స్టేషన్ పరిధిలో మంగళవారం 25 కేవీ రైల్వే ఓవర్ హెడ్ విద్యుత్ వైర్లు ఆకస్మాత్తుగా తెగిపడ్డాయి.దీంతో అధికారులు అప్రమత్తం కావడంతో పెను ప్రమాదం తప్పింది. విద్యుత్ వైర్లు తెగిపడటంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఘటనా స్థలానికి సాంకేతిక సిబ్బంది చేరుకుని దెబ్బతిన్న ఓవర్ హెడ్ వైర్లను పునరుద్ధరించే పనులు చేపట్టారు. రైళ్ల ఆలస్యం వల్ల ప్రయాణికులు గంటల తరబడి స్టేషన్ లోనే వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే తరహాలో పొందూరు రైల్వే స్టేషన్ లో రెండవసారి ఘటన పునరావృతం అయింది. తక్కువ వ్యవధిలో రెండోసారి 25 కేవీ ఓవర్ హెడ్ విద్యుత్ వైర్లు తెగిపడటంతో స్థానికులకు ఆందోళన కలిగిస్తోంది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానికులు , ప్రయాణికులు రైల్వే అధికారులను కోరుతున్నారు. ఎటువంటి ముప్పు లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# వడ్లమూడి వెంకటేశ్వరరావు మృతి రైతు కూలీ ఉద్యమానికి తీవ్ర లోటు

**-ఎఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్ముల సురేష్-**



**బుట్టాయగూడెం జూలై 14(ప్రజాజ్యోతి):-** వడ్లమూడి వెంకటేశ్వరరావు మృతి రైతు కూలీ ఉద్యమానికి తీవ్ర లోటు అని ఎఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్ముల సురేష్ అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వరరావు మంగళవారం దొరమామిడిలో గుండె నొప్పితో మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి టి సుధాకర్,ధర్ముల సురేష్ జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా ధర్ముల సురేష్ మాట్లాడుతూ వడ్లమూడి వెంకటేశ్వరరావు రైతు కూలీ సంఘం గ్రామస్థాయి నాయకుడు నుండి అంచలంచలుగా ఎదిగి ఇటీవల జరిగిన జిల్లా మహాసభలో జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారని ఆయన తెలిపారు.ఎక్కడ రైతు కూలీలకు అన్యాయం జరిగిన అక్కడ ప్రత్యక్షమై ఆ సమస్య కోసం పరిష్కారానికి కృషి చేసేవాడని ఆయన అన్నారు. 2020లో 18 నెలల కొనసాగిన దేశవ్యాప్త రైతు ఉద్యమంలో జంగారెడ్డిగూడెం డివిజన్ లో చురుకైన పాత్ర వహించి అన్ని పోరాట కార్యక్రమాల్లో పాల్గొన్నారని ఆయన గుర్తు చేసుకున్నారు.ఇటీవల జరుగుతున్న వర్జినియా పొగాకు గిట్టుబాటు ధర కావాలని చేస్తున్న ఆందోళనలో ప్రజలను తరలించి చురుకైన పాత్రను వహిస్తున్నారని, పిలవగానే పలికేటువంటి కామ్రేడ్ ను కోల్పోవడం విచారకరమని ఆయన అన్నారు.ఆయన భౌతిక కాయానికి సందర్శించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ జోహార్లర్పించిన వారిలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోరండ్ల శ్రీనివాస్, కారం రాఘవ,ఐ ఎఫ్ టు యు రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి రమణ,ఆదివాసీ సంఘం జాతీయ కన్వీనర్ ఎస్ రామ్మోహన్,మానవ హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు ఎన్ శ్రీమన్నారాయణ,పి వై ఎల్ జిల్లా కన్వీనర్ తగరం బాబురావు,కె పోతిరెడ్డి,ఈ బుషణం,భాషా శ్యామ్ బాబు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు ధర్ముల లక్ష్మి, కారం లక్ష్మి,పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నె వినోద్ కొట్టు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు. వడ్లమూడి వెంకటేశ్వరరావు అంతిమయాత్రలో వందలాది మంది రైతు కూలీలు పాల్గొన్నారు.

## పంట నమోదు ప్రధానమంత్రి పంటల భీమా నమోదు ప్రారంభం



**హొలహర్వి జూలై 14 ప్రజా జ్యోతి:-** పంట నమోదు, ప్రధాన మంత్రి పంటల బీమా నమోదు ప్రారంభం. ఖరీఫ్--2026 సీజన్‌కు సంబంధించిన ప్రధాన మంత్రి పంటల బీమా, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల నమోదు ప్రక్రియ ప్రారంభమైనందున మండలంలోని రైతులందరూ గడువులోపు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని హార్టికల్చర్ ఆఫీసర్ ఇందిరా సూచించారు. బాపురం పచ్చారపల్లి గ్రామాల్లో రైతులకు పంటల బీమాపై అవగాహన కల్పించారు.రైతులు తాము సాగు చేసిన నోటిఫైడ్ పంటలకు సమీపంలోని మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని తెలిపారు.రుణగ్రహీత రైతులు బ్యాంకుల ద్వారా, రుణాలు పొందని రైతులు మీ సేవ కేంద్రాల ద్వారా ప్రీమియం చెల్లించవచ్చన్నారు. నమోదు కోసం ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్, రైతు స్వీయ ధృవీకరణ పత్రం, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.వరి పంటకు ఆగస్టు 15 వరకు, వరి మినహా ఇతర నోటిఫైడ్ పంటలకు జూలై 31 వరకు, గడువులోపు నమోదు పూర్తి చేసుకోవాలన్నారు. పంటలకు బీమా రక్షణ పొందాలని గడువు ముగిసిన తర్వాత ప్రీమియం చెల్లింపులు స్వీకరించబడవు మరియు ప్రీమియం చెల్లించిన రైతులకు మాత్రమే భవిష్యత్తులో పంట నష్టపరిహారం పొందే అర్హత ఉంటుంది.

**పంటల వారీగా ప్రీమియం బీమా మొత్తాల వివరాలు:**

ఎండుమిరప ఒక ఎకరాకు 360 ప్రీమియం చెల్లిస్తే, గరిష్టంగా 90,000 వరకు బీమా మొత్తం లభించే అవ కాశం ఉంది.ఉల్లి ఒక ఎకరాకు 90 ప్రీమియం చెల్లిస్తే, గరిష్టంగా 45,000 వరకు బీమా మొత్తం లభించే అవ కాశం ఉంది.రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ మనోజ్ఞ, రైతులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి ఓటు గల్లంతు

**గుంటూరు :** ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న వేళ మాజీ మంత్రి ఓటే గల్లంతు కావడం చర్చనీయాంశంగా మారింది. మాజీ మంత్రి డాక్టర్ శనక్కాయల అరుణకుమారి పేరు గుంటూరు నగర ఓటరు జాబితాలో కనిపించకపోవడంతో ఆమె అధికారులను ఆశ్రయించారు. ఒక మాజీ మంత్రి ఓటే లేకపోతే సామాన్య ఓటర్ల పరిస్థితి ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.ఓటరు జాబితాలో తన పేరు లేదని ఎన్నికల అధికారులు చెప్పడంతో అరుణకుమారి ఆశ్చర్యానికి గురయ్యారు. అనంతరం గుంటూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తన ఓటును పునరుద్ధరించాలని కోరారు.డాక్టర్ శనక్కాయల అరుణకుమారి 1999 నుంచి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారు. నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రెండో మంత్రివర్గంలో ఆమెకు మంత్రి పదవి దక్కింది.ఇదిలా ఉండగా, కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ముగింపు దశకు చేరుకుంది. ఇంటింటి సర్వే, డిజిటలైజేషన్ ప్రక్రియకు జూలై 14 చివరి గడువుగా నిర్ణయించారు.

# జిల్లా కేంద్రంలో నిరసన ర్యాలీలో పాల్గొన్న ఎస్టియు నాయకులు


**నినాదాలు చేస్తున్న ఎస్ టి యు సంఘం నాయకులు........**



**చాగలమర్రి , జులై 14 ( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** పెండింగ్ లో ఉన్న 12 పెండింగ్ సరెండర్ లీవ్ ల బకాయిలు వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ ఎస్ టి యు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సగం మంది బడిలో-సగం మంది ఉద్యమంలో ఇదే నినాదం ఇదే విధానం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య పిలుపునిచ్చారు. ఇవన్నీ అమలు అయ్యేంతవరకు ఉద్యమం ఆపకూడదని ఎంతవరకైనా పోరాడుతామని అన్నారు.చాగలమర్రి ఎస్టియు బృందం సభ్యులు ఎస్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్, రాష్ట్ర వెబ్సైట్ కమిటీ కన్వీనర్ నాగేంద్ర కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సురేషప్ప, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, ఆర్లగడ్డ మండల అధ్యక్షులు నరసయ్య, చాగలమరి మండల అధ్యక్షులు గురుచంద్రుడు ప్రధాన కార్యదర్శి సుబ్బారావు ఆర్థిక కార్యదర్శి మాబు హుస్సేన్, సీనియర్ నాయకులు, కృష్ణశాస్త్రి, శ్రీనివాసులు, స్వామి రెడ్డి బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**దుకాణాన్ని తనిఖీ చేస్తున్న మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ........**



**చాగలమర్రి , జులై 14 ( ప్రజాజ్యోతి న్యూస్) ;** మండలంలోని ఎరువుల దుకాణదారులు ఎరువులను అధిగ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు చెప్పవని మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ హెచ్చరించారు. మంగళవారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని శ్రీ లక్ష్మి ఆగ్రో టెక్, శ్రీలక్ష్మి నరసింహ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణాలను స్థానిక దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి అందులోని రికార్డులను పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియా అధిక ధరకు అమ్మకాలు చేస్తున్నారని మరియు అమ్మకాలకు సంబంధించిన సరైన బిల్లులు రికార్డులు పొందుపరచనందున శ్రీ లక్ష్మి ఆగ్రో టెక్ నందు 8.54 లక్షల రూపాయల విలువైన ఎరువులు మరియు శ్రీ లక్ష్మి నరసింహ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ దుకాణం నందు 1.45 లక్షల రూపాయల విలువైన ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. అధిక ధరకు అమ్మకాలు చేసిన అమ్మకాలకు సంబంధించిన సరైన రికార్డులు పొందుపరచక పోయిన లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

# ఉద్యోగులు ఉపాధ్యాయు ఐఆర్‌పై జూలై 21 జేఎసీల సమావేశంలో ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాలాజీ




**రాయచోటి ప్రజా జ్యోతి 14, జులై** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21న నిర్వహించనున్న ఏపీ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ (జె ఎస్ సి) సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ సమస్యలపై స్పష్టమైన నిర్ణయాల ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీ యుఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాలాజీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ అమలు చేయడంతో పాటు 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని, 2022 నుంచి చెల్లించాల్సిన సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, అలాగే జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తో పాటు ఇతర పెండింగ్ బకాయిలన్నింటినీ తక్షణమే విడుదల చేయాలని కోరారు.అదేవిధంగా, నూతన జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగుల విభజన పూర్తికాకముందే ఉపాధ్యాయులకు తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టాలని, ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు కోసం ప్రత్యేక సబ్ కమిటీని ఏర్పాటు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జూలై 21న జరిగే జేఎస్సీ సమావేశంలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లపై సానుకూల నిర్ణయాలు తీసుకోకపోతే, ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఇతర ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటించి పోరాటాన్ని ఉద్ధృతం చేస్తామని ఎస్. బాలాజీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.నేడు అన్నమయ్య జిల్లా రాయచోటి మండలంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు ఆధ్వర్యంలో పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన , ఉపాధ్యాయులతో సమావేశమై క్షేత్రస్థాయి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంఘం తరపున ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు వెంకటరామిరెడ్డి, మధుమతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూషణం, జిల్లా గౌరవాధ్యక్షులు పరుశురాం, జిల్లా కార్యదర్శి బాలాజీ, రాయచోటి మండల అధ్యక్షులు నాగేంద్ర బాబు, మండల అధ్యక్షులు శ్రీనివాసులు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## భూరగాం లో స్వయంభుగా వెలసిన శ్రీ ఆకులమ్మ తల్లి.





**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ ఆకులమ్మ తల్లి ఆలయానికి ప్రతి మంగళవారం, ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని దాతలకు ఆలయ కమిటీ ధర్మకర్త పిలుపునిచ్చారు. ఆలయంలో నిత్యపూజలు, ప్రత్యేక అర్చనలతో పాటు ప్రతి మంగళవారం సుమారు 200 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గ్రామ ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆలయ నిర్మాణ పనులను తమ సొంత ఖర్చులతో పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆలయానికి పెయింటింగ్ పనులు చేపట్టాల్సి ఉందని, అలాగే అన్నదాన కార్యక్రమం మరింత సక్రమంగా నిర్వహించేందుకు వంటశాల నిర్మాణం, ఆలయం చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం అత్యవసరంగా అవసరమని వివరించారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం ఉదార హృదయంతో దాతలు ముందుకు వచ్చి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆలయ కమిటీ ధర్మకర్త విజ్ఞప్తి చేశారు.

## రజస్వల మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ సాయి గణేష్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** పాతపట్నం మండలం రౌతు లక్ష్మీపురం గ్రామానికి చెందిన డొల నారాయణరావు తేజేశ్వరి దంపతుల కుమార్తె "యామిని" రజస్వల మహోత్సవంలో పాల్గొని చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారి తనయుడు డాక్టర్ మామిడి సాయి గణేష్ గారి. దంపతులు వీరితో పాటు గ్రామ నాయకులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఐ టి డి పి అధ్యక్షులువావిలపల్లి కనకారావును పరామర్శించిన ఎమ్మెల్యే ఎంజీ ఆర్.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. శ్రీకాకుళం** జేమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఐటీడీపీ అధ్యక్షులు (చిన్న సాయి) తండ్రి ని పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీకాకుళంలోని జేమ్స్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న హిరమండలం మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఐటిడిపి అధ్యక్షులు వావిలపల్లి సాయి కుమార్ (చిన్న సాయి) తండ్రి వావిలపల్లి కనకారావు ని పరామర్శించిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ సందర్భంగా కనకారావు గారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను సూచించారు. ఆయనతోపాటు కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మంచూరు సూర్యనారాయణ రెడ్డి




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 14 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కడప విమానాశ్రయం లో ఘన స్వాగతం లభించింది. బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి మంత్రికి పుష్పగుచ్ఛం అందించి, ఘనంగా స్వాగతం పలికారు. జమ్మల మడుగులో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన దాల్మియా రెండో సిమెంట్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యేందుకు మంత్రి లోకేష్ కడప విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు, అలాగే జిల్లాలోని పలు కీలక రాజకీయ విశేషాలను ఈ సందర్భంగా వారు చర్చించుకున్నారు. మంత్రి లోకేష్‌ను కలిసిన వారిలో బద్వేల్ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఈరోజు చెన్నూరు మండలంలోని శివాల పల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని జరపడం జరిగింది.







ఇందులో మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి మాట్లాడుతూ రైతులు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద ఇన్సూరెన్స్ అమౌంట్ ను బ్యాంకుల ద్వారా గాని, మీసేవ సెంటర్ ద్వారా గాని లేదా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన వెబ్సైట్లో రైతులు సొంతంగా చేసుకునే అవకాశం కూడా కలదు అని తెలియజేసారు.జొన్న, మినుము, కంది, పసుపు పంటలకు ప్రీమియం జూలై 31వ తేదీ లోపల చెల్లించవలసి ఉంటుంది. వరి పంటకు ఆగస్టు 15వ తేదీ వరకు ప్రీమియం చెల్లించవచ్చును. ఇందుకు ఆధార్ కార్డ్, బ్యాంకు బుక్, పాస్ బుక్ అలాగే పంట వేసుకున్నట్టు సెల్ఫ్ డిక్లరేషన్ ఫామ్ కావలెను. అదే కౌలు రైతుకు సిసిఆర్సి కార్డు గాని, ఓనర్ రైతు మరియు కౌలు రైతు మధ్య చేసుకున్న ఎగ్రిమెంట్ గాని సమర్పించవలసి ఉంటుంది అని చెప్పారు.అలాగే వాతావరణ ఆధారిత బీమా కింద వేరుశనగ, చీనీ బత్తాయి, అరటి పంటలకు జూలై 15 వ తేదీ లోపల ప్రీమియం చెల్లించవలెను అని తెలియజేశారు. ఎల్ నీనో ప్రభావం వల్ల సాధారణ వర్షపాతం కంటే 40% తగ్గే అవకాశం ఉన్నందున రైతులు వరి బదులు మినుము, కంది, కొర్ర,ఆముదము, కూరగాయలు వంటి పంటలు పండించాలని తెలియజేసారు. ప్రీ మన్సూను డ్రై సోయింగ్ కింద 25 రకాల విత్తనాలు పొలంలో చల్లుకొని భూమిని సారవంతం చేసుకోవాలి అని తెలిపారు. అలాగే లోతు దుక్కులు చేసుకొని పడిన వర్షం పొలంలోనే ఇంకినట్టు చేసుకోవాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఐ పావని, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది- ఎల్ వన్ వెంకటయ్య మరియు ఇతర సిబ్బంది,వీఆర్ఏ పుల్లయ్య మరియు రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా శివాల పల్లి శ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహ స్వామి అమావాస్య పూజలు



**చెన్నూరు ,జులై ,14,** చెన్నూరు మండలం శివాల పల్లి లో జింకల వంక ప్రక్కన వెలసిన శ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయం నందు ఈ జ్యేష్ఠ బహుళ అమావాస్య మంగళవారం ఉదయం 7:00 గంటలకు స్వామి వారికి పంచామృత పంచాభిషేకము పూజలు వైభవంగా నిర్వహించారు, శ్రీ వీర భద్ర లక్ష్మీ నరసింహ స్వామి వారికి అభిషేక పూజలు ఉభయ దాతలు కీర్తిశేషులు చెన్నూరు మండలం బలిసింగాయపల్లి గ్రామానికి చెందిన దాదిరెడ్డి సుబ్బారెడ్డి గారి జ్ఞాపకార్థం వారి సతీమణి దాదిరెడ్డి భాగ్యమ్మ వారి కుమారుడు దాదిరెడ్డి సుధీర్ రెడ్డి వీరి సతీమణి దాదిరెడ్డి మధు మాలిక వీరి కుమార్తెలు దాదిరెడ్డి వేదాన్షిక ,దాదిరెడ్డి దార్షిక మరియు వారి కుటుంబ సభ్యులు తో పాటు కొండపేట గ్రామానికి చెందిన తమటం నాగిరెడ్డి పత్తి తిరుపతమ్మ కడప నగరానికి చెందిన మోహన ఆచార్య శివాలపల్లె గ్రామానికి చెందిన ఆదిమూలం పెద్ద పుల్లయ్య గన్నేపల్లి గ్రామానికి చెందిన వెంకటసుబ్బయ్య పలువురు చే ఆలయం ప్రధాన అర్చక పురోహితులు శ్రీ కిరణ్ కుమార్ శర్మ వేద మంత్రోజ్వాలాల మధ్య స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు, ముందుగా శ్రీశ్రీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవాలయం (లక్కిరెడ్డిపల్లి) ప్రధాన ఆలయ అర్చకులు ఆదిమూలం రెడ్డి శేఖర్ గంగమ్మ దేవాలయం తరపున శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేకానికి ఉపయోగపడే కేజీ బరువు గల ఇత్తడి జల్లెడ సమర్పించారు, స్వామివారికి వస్త్రాలు పూలు పండ్లు పాలు నెయ్యి దాదిరెడ్డి భాగ్యమ్మ కుటుంబ సభ్యులు సమర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ వ్యవస్థాపకులు శ్రీ పొట్టి పా టి ప్రతాప్ రెడ్డి ఏర్పాటు చేయగా ముందుగా వినాయకునికి అభిషేక పూజలు వస్త్ర పూల అలంకరణ నిర్వహించారు, అనంతరం శ్రీ వీరభద్ర లక్ష్మీ నరసింహ స్వామికి అభిషేక పూజలు నిర్వహించారు, వస్త్ర పూల అలంకరణ నిర్వహించారు ,పూజలు అనంతరం ఆలయ ప్రధాన అర్చక పురోహితులు శ్రీ కిరణ్ కుమార్ శర్మ దాదిరెడ్డి భాగ్యమ్మకు స్వామివారి తరఫున పూలు పండ్లు తీర్థప్రసాదాలు అందించారు, భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయం తరఫున ఆలయ వ్యవస్థాపకులు పి ప్రతాప్ రెడ్డి తీర్థ ప్రసాదాలు అందజేశారు, ఈ జేష్ట బహుళ అమావాస్య మంగళవారం కావడంతో స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు, సమీప ప్రాంతాల గ్రామాల ప్రజలు రైతులు దర్శించుకున్న వారిలో ఉన్నారు

## డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లి కూనవరం రేంజ్‌లో వినూత్న కార్యక్రమం









**కూనవరం, జూలై 14: ప్రజా జ్యోతి** ఉప ముఖ్యమంత్రి మరియు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సీడ్ బాల్స్ కార్యక్రమం"లో భాగంగా చింతూరు డివిజన్, కూనవరం రేంజ్ పరిధిలోని బోదునూరు బీట్లో మంగళవారం డ్రోన్ సాంకేతికత ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లే వినూత్న కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం చింతూరు డివిజనల్ అటవీ శాఖాధికారి డి. రవీంద్రనాథ్ రెడ్డి, ఐ ఎఫ్ ఎస్ ఆలోచనలకు అనుగుణంగా, సబ్-డివిజనల్ అటవీ శాఖాధికారి, కూనవరం శ్రీ రాఘవరావు, ఎస్ ఎఫ్ ఎస్ పర్యవేక్షణలో, రేంజ్ అధికారి ఎస్. రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డ్రోన్ ద్వారా చేరుకోలేని కొండ ప్రాంతాలు, దట్టమైన అటవీ ప్రాంతాల్లో సీడ్ బాల్స్‌ను గాల్లో నుంచి వెదజల్లారు. ఆధునిక సాంకేతికతను వినియోగించడం వల్ల తక్కువ సమయంలో విస్తారమైన అటవీ ప్రాంతంలో విత్తనాలను చల్లడం సాధ్యమైందని అధికారులు తెలిపారు.రేంజ్ అధికారి శ్రీ ఎస్. రామకృష్ణ గారు మాట్లాడుతూ, వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకుని డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్‌ను వెదజల్లడం వల్ల సహజసిద్ధంగా మొక్కలు మొలకెత్తి అడవుల విస్తీర్ణం పెరగడంతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించేందుకు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి కె. రాజారావు , బీట్ అధికారులు పి. సుధీర్, శ్రీ బసవయ్య, అటవీ సిబ్బంది, డ్రోన్ ఆపరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.డ్రోన్ సాంకేతికతతో సీడ్ బాల్స్ వెదజల్లడం ద్వారా పచ్చదనం పెంపొందించి, అటవీ పునరుద్ధరణకు నూతన దిశగా కూనవరం రేంజ్ మరో అడుగు ముందుకు వేసింది అని అధికారులు పేర్కొన్నారు.

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సిపి నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి

**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్: జూలై 14:** శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో అంజి:వోటర్ ఎన్యుమరేషన్ కార్యక్రమంలో భాగంగా హిందూపురం మండలం చౌళూరు గ్రామం మరియు రామచంద్రపురం గ్రామాల్లో పర్యటించిన రాష్ట్ర కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి బీ ఎల్ ఓ లు మరియు బీ ఎల్ ఏ లతో కలిసి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నంజప్ప మాజీ సర్పంచ్ రాజు లోకేష్ రెడ్డి బొమ్మన్న శివ నాగరాజు శంకరప్ప ప్రకాష్ సురేష్ తదితరులు మరియు వైఎస్సార్‌సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వైకాపా పార్టీ పరిశీలికుడు ఎమ్మెల్సీ అప్పిరెడ్డి ని, ఎస్టి సెల్ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన: గోవింద నాయక్



**గుంతకల్లు జులై 14 (ప్రజా జ్యోతి):** గత రెండు నెలల క్రితం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై. వెంకట రామి రెడ్డి మరియు వైకాపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు నైరుతి రెడ్డి సూచనల మేరకు వైకాపా ఎస్టి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గా ఎన్. గోవిందు నాయక్ నియమించడం జరిగింది. ఈ పదవి బాధ్యతలు గోవింద నాయక్ ను నియమించడం తో సోమవారం విజయవాడ లోని తాడేపల్లి వైఎస్ఆర్సిపి క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్సీ మరియు వైకాపా పార్టీ కార్యాలయ పరిశీలికు డు అయిన అప్పి రెడ్డి ని అలాగే వైకాపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు గుండా సురేంద్ర బాబు ని గోవింద నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాలు వేసి పూల బొకే అందజేసి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేయడమైనది. అనంతరం రాష్ట్రంలో జరుగుతు న్న ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులు మరియు కావలిలో గిరిజన మహిళ పై జరిగిన సంఘటన గురించి చర్చించడం జరిగింది. త్వరలో ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో రాష్ట్ర అనుబంధ సంఘ నాయకులు జిల్లా నాయకులు, నియోజక వర్గ నాయకులు త్వరలో తాడేపల్లి క్యాంపు కార్యాల యం నందు భారీ ఎత్తున సమావేశం కార్యక్రమం జరుగుతుందని, ఈ సమావేశానికి రాష్ట్రంలో ఉండే గిరిజన వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘ నాయకులు ప్రతి ఒక్కరూ వచ్చి పార్టీ కార్యక్రమాలో పాల్గొని ప్రతి ఒక్క కార్యక్రమాలు రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనపై ఏ సమస్య వచ్చినా పోరాటం చేయాలని ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర బాబు తెలియజేశారని గోవింద నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మూడవత్ వెంకటేష్ నాయక్ మరియు రాజేష్ తదితరులు నాయకులు కలవడం జరిగింది.

## రేగులపాడులో 90% వరి విత్తనాల పంపిణీ పూర్తి కూటమి ప్రభుత్వానికి రైతుల కృతజ్ఞతలు



**కూనవరం జూలై 14 ప్రజా జ్యోతి** పోలవరం జిల్లా, కూనవరం మండలం: రేగులపాడు సచివాలయం పరిధిలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా కొనసాగి, సుమారు 90 శాతం మంది రైతులకు విత్తనాల పంపిణీ పూర్తి అయింది.ఈ కార్యక్రమంలో టీడీపీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (ఎస్టీ సెల్) సోడే మధుసూదన్ రావు, క్లస్టర్ ఇన్‌చార్జ్ మోసం రాము, బూత్ ఇన్‌చార్జ్ సోడే వీరభద్రం, గ్రామ కమిటీ అధ్యక్షుడు బుగ్గ ముత్తయ్య, పైదరాజు, బుగ్గ కన్నయ్య, గుండం ఏడుకొండలు (యూత్ అధ్యక్షులు), టీ తమ్మయ్య, సోడే రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, పంచాయతీ సెక్రటరీ ఎస్. అభిలాష్, లింగాపురం సచివాలయ సెక్రటరీ రైతులకు అవసరమైన సూచనలు అందిస్తూ విత్తనాల పంపిణీని సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతులకు నాణ్యమైన విత్తనాలను సకాలంలో అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్య, ఐటీ ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్లకు రైతుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.సకాలంలో వ్యవసాయ ఇన్‌పుట్లు అందడం వల్ల ఖరీఫ్ సాగు పనులు వేగవంతమై, రైతుల దిగుబడి, ఆదాయం పెరుగుతాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పార్టీ నాయకులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తామని స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయిలో "బెస్ట్ పెర్ఫార్మింగ్ స్వచ్ఛ రథం ఆపరేటర్" అవార్డు అందుకున్న చెన్నూరు మండల స్వచ్ఛ రథం ఆపరేటర్ శ్రీ జటాల్ సాబ్ గారి సాదక్ పీర్.



చెన్నూరు మండలానికి చెందిన స్వచ్ఛ రథం ఆపరేటర్ శ్రీ జటాల్ సాబ్ గారి సాదక్ పీర్ రాష్ట్ర స్థాయిలో "బెస్ట్ పెర్ఫార్మింగ్ స్వచ్ఛ రథం ఆపరేటర్" అవార్డుకు ఎంపికై గౌరవనీయులైన పంచాయతీ రాజ్ కమిషనర్ శ్రీ ఎం. కృష్ణ తేజ, ఐ.ఏ.ఎస్. గారి చేతుల మీదుగా అవార్డును అందుకోవడం చెన్నూరు మండలానికే కాకుండా వైఎస్సార్ కడప జిల్లాకు గర్వకారణమని మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి. కిరణ్ మోహన్ రావు తెలిపారు.స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని గ్రామీణ స్థాయిలో విజయవంతంగా అమలు చేయడంలో శ్రీ సాదక్ పీర్ విశేష కృషి చేశారని ఆయన కొనియాడారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ డ్రై వ్యర్థాల సేకరణ, తడి--పొడి చెత్త వేరు చేయడం, ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించడం, స్వచ్ఛత పట్ల బాధ్యతను పెంపొందించడం వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు.అంతేకాకుండా, స్వచ్ఛ రథం ద్వారా గ్రామాల్లో తిరుగుతున్న సమయంలో ప్రజలకు అవసరమైన నిత్యావసర గృహోపకరణాలను పేద, ధనిక అనే తేడా లేకుండా అందుబాటులో ఉంచి ప్రజల ఆదరణ పొందడం ఆయన సేవలలో మరో ప్రత్యేకతగా నిలిచిందని తెలిపారు.ఈ అవార్డు ఆయన కృషికి, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావానికి దక్కిన అత్యున్నత గుర్తింపని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా మరెన్నో విజయాలు సాధించి స్వచ్ఛ ఆంధ్ర--స్వర్ణ ఆంధ్ర లక్ష్య సాధనలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు శ్రీ జటాల్ సాబ్ గారి సాదక్ పీర్ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.
ఎంపిడిఓ, చెన్నూరు

## మహిళల భద్రతే లక్ష్యం.. సైబర్ నేరాలపై అప్రమత్తతే ఆయుధం

డొంకరాయి పోలీసుల అవగాహన సదస్సు




**డొంకరాయి, జూలై 14:** డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సింధువాడ గ్రామంలో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై డొంకరాయి పోలీసులు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ పోలీస్ సీఐ కన్నప్ప రాజు, డొంకరాయి ఎస్సై చరణ్ నాయక్, మహిళా పోలీసు సిబ్బంది, ఏఎన్ఎం సిబ్బంది పాల్గొని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని తెలిపారు. అలాగే గంజాయి అక్రమ రవాణా, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి, మహిళల భద్రత, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు

## ఉపాధి దాహం




**కుక్కునూరు,ప్రజా జ్యోతి,జులై 14 :** కుక్కునూరు మండలంలోని చీరవల్లి పంచాయితీలో ఉపాధి నిధులు భారీగా ఖర్చు అయ్యాయి.చెరువుల్లో పనిలేదు గడ్డి మాత్రం ఉంది.ఎక్కడికి పోతుంది డబ్బు.చేయాల్సిన పని ఎందుకు చేపించటం లేదు.కింది నుంచి పై వరకు తనిఖీలు లేకపోవడంతో చేస్తే కుంభకోణం చేయాలనుకున్నారేమో ఏ చెరువు చూసినా మేజర్మెంట్ బుక్ కొలతలకు చేసిన పనికి సంబంధం లేకుండా పోయింది.అడవి చెరువు లో గడ్డి తప్ప పనిలేదు.కానీ లక్షలు స్వాహా అయ్యాయి.మండలంలోని ఒక్క చీరవల్లి పంచాయితీ కే భారీగా ఉపాది నిధులు వచ్చాయి.ఈ చైన్ లింక్ దోపిడీలో మేటి పని చేపించకుంటే ఎఫ్ ఏ ఏం చేస్తున్నట్టు,ఎఫ్ఏ తప్పు చేస్తే టీ ఏ.ఏం చేస్తున్నట్టు,టీ ఏ తప్పు చేస్తే ఏపిఓ ఏం చేస్తున్నట్టు. ఎవరూ కూడా క్షేత్ర స్థాయిలో పని పరిశీలన చేయకుంటే ఇందులో తప్పు ఎవరు చేసినట్టు? అక్రమాలను బయట పెడితే పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేసి ఎఫ్ ఏ లను సస్పెండ్ చేయటం పరిపాటిగా మారింది.ఈ కుంభకోణంలో మేటిలను కూడా విచారిస్తే అసలు నిజాలు బయటికి వస్తాయని ప్రజలు కోరుతున్నారు. ప్రజల సొమ్మును కాజేయటం క్రిమినల్ నేరం కింద పరిగణనలోకి తీసుకొని భాద్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## కార్మికుల హక్కుల పరిరక్షణే లక్ష్యం

- కార్మికుడికి భరోసా కల్పించేందుకే కనకదుర్గా లేబర్ అసోసియేషన్ ఏర్పడింది
- పేద శ్రామికులకు అండగా నిలిచి , న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తాం
- కార్మికులు శ్రమ దోపిడీకి గురి కాకుండా చూడటమే ధ్యేయం
- కనకదుర్గ లేబర్ అసోసియేషన్ చైర్మన్ గరికి సూరిబాబు , అధ్యక్షులు గరికి లక్ష్మణ్




**హైదరాబాద్ , ప్రజాజ్యోతి న్యూస్:** కార్మికుల హక్కుల పరిరక్షణే శ్రీ కనకదుర్గా లేబర్ అసోసియేషన్ సంఘం లక్ష్యమని శ్రీ కనకదుర్గా లేబర్ అసోసియేషన్ చైర్మన్ గరికి సూరిబాబు, గరికి లక్ష్మణ్ అన్నారు. మంగళవారం నాడు అమావాస్య సందర్భంగా కనకదుర్గా కాలనీ లో ఒక రోజు బందు ప్రకటించారు. ఈ సందర్భంగా కార్మికులందరూ ఒకచోట సమావేశమై , వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ కనకదుర్గా లేబర్ అసోసియేషన్ కేవలం ఒక సంఘం మాత్రమే కాదని , కష్టాల్లో ఉన్న ప్రతీ ఒక్క కార్మికుడికి భరోసానిచ్చే నమ్మకమైన వేదికగా సేవలందిస్తోందన్నారు. శ్రామిక వర్గం ఎదుర్కొంటున్న ఆర్థిక , సామాజిక సమస్యలను గుర్తించి ,వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడమే సంఘం ప్రధాన లక్ష్యమన్నారు. కార్మికులకు ఎటువంటి అన్యాయం జరిగిన ,వారి హక్కుల పరిరక్షణ కోసం చట్టబద్ధంగా న్యాయబద్దంగా పోరాడుతూ వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. శ్రమ దోపిడీ , వేతనాల సమస్యలు , ఉపాధి భద్రత సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో కార్మికులకు అండగా నిలిచి , అవసరమైన సహాయం అందిస్తామని తెలిపారు. కార్మికుల కష్టానికి తగిన గుర్తింపు తీసుకురావడం వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కల్పించే లేబర్ ఇన్సూరెన్స్ వరింపజేసేందుకు కృషి చేయడం , అవసరమైన సమయాలలో న్యాయ సలహాలు , సహాయ సహకారాలు అందించడం ద్వారా శ్రామికుల జీవితాల్లో భరోసా నింపేందుకు శ్రీ కనకదుర్గా లేబర్ అసోసియేషన్ ఎల్లవేళలా ముందు ఉంటుందన్నారు. కార్మికుల కష్టసుఖాల్లో భాగస్వామ్యులుగా ఉంటూ , వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తామని ,ప్రతీ శ్రామికుడికి అండగా నిలవడం తమ సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతీ కార్మికుడి సంఘం తరపున ఐ.డి కార్డులు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# భద్రాద్రి రామయ్య సన్నిధిలో 'జనసేన' ప్రత్యేక పూజలు

### పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని ప్రజాసేవలోకి తిరిగి రావాలని జనసేన శ్రేణుల ప్రార్థనలు






**ఎటపాక, జూలై 14 (ప్రజాజ్యోతి):**ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎటపాక జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్రచికిత్స జరగడంతో ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని జనసేన నాయకులు, కార్యకర్తలు భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామిని ప్రార్థించారు. ఆలయ అర్చకులు పవన్ కళ్యాణ్ పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం తీర్థప్రసాదాలు అందించి, ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ సీతారాముల వారిని వేడుకున్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా క్షేత్రంలోకి వచ్చి ప్రజల సేవలో కొనసాగాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక జనసేన పార్టీ నాయకులు మారాసు గంగాధర్, బొడ్డు ఆనంద్, కొమ్ము వెంకటేష్, గోవింద్ వెంకట్, ఓబినేని శివకృష్ణ, తంత్రపల్లి సత్యనారాయణ, మందా సాయి, గద్దల ప్రవీణ్, మందా రాజేష్‌తో పాటు పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వేడంగి పాలెం లో 100కె వి. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం





**మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు.**

**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. జులై 14.** పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పోడూరు మండలం వేడంగి పాలెంలో ఏర్పాటు చేసిన 100కె వి. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను శుక్రవారం ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న క్లస్టర్ ఇన్ ఛార్జ్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు పాలకొల్లు నియోజకవర్గంలో తమ విద్యుత్ లోవోల్టేజ్ సమస్యలను పరిష్కరించటంలో ముందుంటున్నారన్నారు. అవసరమైనచోట విద్యుత్ సబ్ స్టేషన్ ల నిర్మాణం, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లకు నిధులు మంజూరు చేయించి ఏర్పాటు చేయిస్తున్నారని అన్నారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా చెయ్యటంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటున్నదన్నారు. కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మేడిశెట్టి సత్యనారాయణ (బుజ్జి ) మాట్లాడుతూ వేడంగి పాలెంలో లోవోల్టేజ్ సమస్య ఉందని ఈ సమస్యను స్థానిక నాయకులతో కలిసి మంత్రివర్యులు రామానాయుడు ని కలిసి కొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చెయ్యాలని కోరామన్నారు. మంత్రివర్యులు స్పందించి రూ. 7 లక్షల 25వేలు నిధులు మంజూరు చెయ్యటంతో ఒక కిలోమీటరు మేర కొత్త విద్యుత్ లైన్ వేసి 100కేవీ కొత్త విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయించటం జరిగిందన్నారు. తమ గ్రామంలో విద్యుత్ లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్థులు మంత్రి నిమ్మల రామానాయుడుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నారన్నారు. ఎంపీటీసీ దూసనపూడి దొరబాబు, ట్రాన్స్ కో ఎ డి ఇ సీ హెచ్ రామకృష్ణ, ఏ ఇ యమ్ సత్యనారాయణ టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు దూబా వెంకటేశ్వరరావు జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు లంకలపల్లి ప్రసాద్ స్థానిక కూటమి నాయకులు మేకా నాగబాబు గుడాల సత్యనారాయణ కోటి మధు ఆసం లింగమూర్తి పూతినీడి చింతారావు ఇలపకుర్తి బుజ్జి తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు

**హాస్టళ్లను సందర్శించిన వైద్యాధికారులు..**

**విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.**



**గోకవరం (ప్రజా జ్యోతి ప్రతినిధి) జులై 14::** గోకవరం మండలం లోని పలు ప్రభుత్వ హాస్టల్స్ లో వైద్య సిబ్బంది విద్యార్థులు కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం జి. కొత్తపల్లి పి . హెచ్. సి వైద్యధికారులు డా. తిరన్, డా. నిఖిత పర్యవేక్షణలో నిర్వహించబడినది. దీనిలో భాగంగా ప్రభుత్వ గురుకుల పాఠశాల భూపతి పాలెం ను డా. తిరన్, గోకవరం సంజీవయ్య నగర్ నందుగల సాంఘిక సంక్షేమ హాస్టల్ ను డా. నిఖిత సందర్శించి విద్యార్థులకు వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పిల్లలకు హిమోగ్లోబిన్, ఎత్తు, బరువులు, బాడీ మాస్ ఇండెక్స్ లు నమోదు చేసి పలు సూచనలు ఇచ్చారు.అనారోగ్య సమస్యలు వున్నవారికి చికిత్స అందించారు. హాస్టల్స్ నిర్వహణ, త్రాగు నీటి సరఫరా,వంట గది పరిశుభ్రత, డార్ మెట్రి మరియు మెనూ పరిశీలించి వార్డెన్స్ కు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమం లో వార్డెన్స్ భూపతి పాలెం నుండి ప్రిన్సిపాల్ జి. అశోక్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఆర్. రాజా, హాస్టల్ నర్స్ గ్రేస్,సాంఘిక సంక్షేమ హాస్టల్ గోకవరం -4 నుండి వార్డెన్ జి.రామకృష్ణ పాల్గొన్నారు వైద్య సిబ్బంది దినేష్, కుమారస్వామి, వినోలియా,మోనిక, పవన్,ఆచారి,విశ్వనాథం, వరలక్ష్మి, వెంకటలక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.

# వార్డెన్‌కు గ్రామస్తుల అండ.. సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ కలెక్టర్‌కు విజ్ఞప్తి

### గన్నేరుకొయ్యపాడులోనే తిరిగి విధులు అప్పగించాలని డిమాండ్

### విద్యార్థుల సంక్షేమానికి అంకితభావంతో పనిచేసిన అధికారి అని గ్రామస్తుల ప్రశంసలు





**ఎటపాక, జూలై 14 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట గ్రామపంచాయతీ గన్నేరుకొయ్యపాడు సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతి గృహ వార్డెన్ ఏ. దుర్గా పవన్ కుమార్పై విధించిన సస్పెన్షన్‌ను వెంటనే ఎత్తివేసి, అదే వసతి గృహంలో తిరిగి విధులు అప్పగించాలని గౌరీదేవిపేట గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు బహిరంగ విజ్ఞప్తి చేశారు. మంగళవారం విచారణ కోసం వచ్చిన అధికారులను కలిసి తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.తప్పుడు ప్రచారంతో చర్యలు తీసుకున్నారని ఆవేదన వసతి గృహంలో విద్యార్థులతో వెట్టి చాకిరి చేయిస్తున్నట్లు కొన్ని ప్రసార మాధ్యమాల్లో వచ్చిన కథనాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వార్డెన్‌ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో విచారణ నిమిత్తం వసతి గృహానికి వచ్చిన సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎంవీఎన్. మూర్తి, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి జయలక్ష్మిలను గ్రామస్తులు, స్థానిక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు ఆధ్వర్యంలో కలిసి వాస్తవాలను వివరించారు.యోగా కార్యక్రమాన్ని వక్రీకరించారని ఆరోపణ కూటమి ప్రభుత్వం అందించిన కొత్త దుస్తులు ధరించిన విద్యార్థులు వసతి గృహ ప్రాంగణంలో యోగా చేస్తున్న దృశ్యాలను కొందరు వైకాపా నాయకులు కావాలనే వెట్టి చాకిరిగా చిత్రీకరించి, తమకు అనుకూలంగా ప్రచారం చేశారని గ్రామస్తులు ఆరోపించారు. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ దుష్ప్రచారం జరిగిందని, వసతి గృహంలో ఎలాంటి వెట్టి చాకిరి జరగలేదని స్పష్టం చేశారు.విద్యార్థుల కోసం సేవాభావంతో పనిచేసిన వార్డెన్ వార్డెన్ దుర్గా పవన్ కుమార్ విద్యార్థుల సంక్షేమాన్ని ప్రధానంగా భావించి అంకిత భావంతో పనిచేస్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. వసతి గృహ పరిసరాల పరిశుభ్రత కోసం తన సొంత ఖర్చులతో కూడా చర్యలు చేపట్టారని తెలిపారు. గతంలో పలువురు వార్డెన్లు పనిచేసినా, ఇంతటి క్రమశిక్షణ, సేవా దృక్పథం కలిగిన అధికారి అరుదని పేర్కొన్నారు.సస్పెన్షన్ ఎత్తివేసి తిరిగి పోస్టింగ్ ఇవ్వాలని వినతి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా దుర్గా పవన్ కుమార్‌పై విధించిన సస్పెన్షన్‌ను తక్షణమే రద్దు చేసి, గన్నేరుకొయ్యపాడు బాలుర వసతి గృహంలోనే తిరిగి విధులు అప్పగించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావుతో పాటు మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు, కె. రామచంద్రరావు, డి.ఎల్.ఎన్. స్పందన, ఎం. లక్ష్మణరావు, కె. సులోచన, డి. అశోక్ కుమార్, ఎం. రమణ, సిహెచ్. రాజా, డి. రవి, బి. హరి, రాము, ఎం. శ్రీను తదితర గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజాస్వామ్యం ఖూనీ.. అస్సాగో ఇథనాల్ పరిశ్రమ విస్తరణను అడ్డుకుంటాం!





**పాటంశెట్టి సూర్యచంద్ర**
**ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి**

**గోకవరం ప్రజా జ్యోతి ప్రతినిధి జూన్ 14::** జగ్గంపేట నియోజకవర్గంలో ప్రభుత్వ అండదండలతో స్థానిక ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ సాగుతున్న అరాచక పాలనపై తక్షణమే చర్యలు చేపట్టాలని సూర్యచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గోకవరం మండలం, గుమ్మళ్ళదొడ్డి గ్రామంలోని అస్సాగో ఇథనాల్ పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 2 లక్షల లీటర్ల నుండి 3 లక్షల లీటర్ల తయారీ పెంచేందుకు నేడు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ (గ్రామసభ) కేవలం ఒక ప్రహసనంగా మారిందన్నారు.?ప్రజల పక్షాన నిలబడి వారి గొంతుకను వినిపించడానికి సిద్ధమైన మమ్మల్ని పోలీసు బలగాలతో నిర్బంధించిన దుర్మార్గమైన చర్యని పాటంశెట్టి సూర్యచంద్ర తీవ్రంగా ఖండించారు

**ప్రజాస్వామ్య హక్కుల కాలరాత:**
ప్రజాభిప్రాయ సేకరణ గ్రామసభలో మాట్లాడే కనీస హక్కును కూడా నిరాకరిస్తూ, పోలీసులను అడ్డుపెట్టుకుని సభను జరపడం ఎంతవరకు సమంజసం? మేమేమీ తీవ్రవాదులం కాదు, చట్టాన్ని గౌరవించే పౌరులం. మా గొంతు నొక్కడం ద్వారా ప్రభుత్వం ఏ అరాచకాన్ని దాచాలని చూస్తోందని ప్రభుత్వాన్ని సూర్యచంద్ర ప్రశ్నించారు

**పర్యావరణ విధ్వంసం:**
ఇప్పటికే ఉన్న పరిశ్రమ వల్ల శబ్ద, వాయు, జల కాలుష్యం తీవ్రస్థాయికి చేరింది. ఒక లీటర్ ఇథనాల్ తయారీకి ఏకంగా 5 లీటర్ల భూగర్భ జలాలు అవసరమవుతున్నాయి. అంటే నిత్యం సుమారు 15 లక్షల లీటర్ల నీటిని తోడేస్తూ ఉంటే, రాబోయే రోజుల్లో ఈ ప్రాంతంలో వ్యవసాయం నిర్వీర్యమై, తాగునీటి కటకట ఏర్పడటం ఖాయమన్నారు.

**భయంకరమైన కాలుష్యం:**
నిత్యం సుమారు 225 టన్నుల కార్బన్ డై ఆక్సైడ్ (సిఓటి2) ప్రమాదకరమైన కాలుష్యం గాలిలోకి విడుదలవుతుండటం వల్ల వాతావరణం కలుషితమై స్థానిక ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు.

**స్థానిక ఎమ్మెల్యే ద్వంద్వ విధానాలు:**
నాడు ఎన్నికల ప్రచారంలో "ఈ ఫ్యాక్టరీని రద్దు చేస్తాం" అని ప్రగల్భాలు పలికిన స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గారు మరియు వారి కుమారుడు జ్యోతుల నవీన్ గారు ఎక్కడికి వెళ్లారన్నారు, ప్రజలు ఇంతగా అల్లాడుతుంటే, తిరుపతిలో బోర్డు మీటింగ్ ఉందంటూ తప్పించుకుపోవడం వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటన్నారు.అస్సాగో యాజమాన్యం నుండి ఎన్ని కోట్లు ముట్టాయని ఈరోజు ఈ రకమైన పారిపోకడలకు పాల్పడుతున్నారని సూర్యచంద్ర ప్రశ్నించారు

**"స్వచ్ఛమైన గాలి...స్వచ్ఛమైన నీరు... స్వచ్ఛమైన పరిసరాలు ప్రజల హక్కు!"**
పచ్చని ప్రకృతిని,ఆరోగ్యవంతంగా ఉన్న పర్యావరణాన్ని? పాడుచేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అస్సాగో ఇథనాల్ పరిశ్రమను తక్షణమే ఇక్కడి నుండి తరలించాలని అధికార పార్టీ అరాచకాలకు, ప్రభుత్వ నిర్బంధాలకు భయపడమని,రాబోయే రోజుల్లో ప్రజా ఆగ్రహానికి ఈ ప్రభుత్వం కొట్టుకుపోవడం ఖాయమని సూర్యచంద్ర తెలిపారు.

# కన్యకా పరమేశ్వరి డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం




**గుంతకల్లు జూలై 14 (ప్రజా జ్యోతి):** స్థానిక కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) లో ఈరోజు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ అంశంపై ముఖ్య అతిథిగా హాజరైన గుంతకల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి యు. దేవదాసు ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ప్రాధాన్యత మరియు మరియు ప్రపంచ జనాభా పెరుగుదల వలన ఏర్పడే అభివృద్ధి నిరోధకాలను అదేవిధంగా కొనసాగించగలిగే అభివృద్ధి లక్ష్యాలను విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. అదేవిధంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య ప్రపంచ జనాభా పరిణామాలు లాభనష్టాలు అభివృద్ధి వనరుల సమతుల్యత మొదలగు అంశాలను వివరంగా తెలియజేశారు. అదేవిధంగా డాక్టర్.కె.శ్రీధర్ అర్థశాస్త్ర అధ్యాపకులు ఎస్వీ జీఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కళ్యాణ్ దుర్గం వారు భారత దేశ అభివృద్ధిలో దేశ జనాభా యొక్క పాత్రను తెలియజే శారు. అదేవిధంగా మానవ మూలధనం అవస్థాపన సౌకర్యాలు దేశ అభివృద్ధికి ప్రధాన అంశాలుగా గౌరవ అతిథి తెలియజేశారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డా. ఏ. లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ .హెచ్. మరి స్వామి, అర్థశాస్త్ర ఇన్చార్జి అధ్యాపకుల వారు విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రవిశంకర్ శర్మ, హిస్టరీ అధ్యాపకులు డాక్టర్ కే గోపి నాయక్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు శ్రీమతి జేవీ చైతన్య, ఆంగ్ల అధ్యాపకులు నాగరాజు, రసాయన శాస్త్ర అధ్యాపకులు జాకీర్ కామర్స్ అధ్యాపకులు డాక్టర్ జి పవన్ కుమార్, డాక్టర్ రాఘవేంద్ర ప్రసాద్, కె రాజశేఖర్, అల్తాఫ్ హుస్సేన్, శివ శంకర్ మరియు ఇతర అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం




**హోలహర్వి జూలై 14, ప్రజా జ్యోతి:-**పొలం పిలుస్తోంది కార్యక్రమం సందర్భంగా మంగళవారం సిద్దాపురం , బల్లూరు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి జిలాన్ భాష మాట్లాడుతూ ప్రత్తి పంటకు ఎకరాకు రూ.2000/- , వేరుశనగ పంటకు ఎకరాకు రూ.560/- ప్రీమియంతో పంటభీమా చేసుకోవాలని అన్నారు. ప్రత్తి , వేరుశనగ పంటకు పంటభీమా గడువు జూలై 15 వరకు బ్యాంకు లోన్ ఉన్న రైతులు బ్యాంకును సంప్రదించి పంటభీమా చేసుకోవాలి. లోన్ లేని రైతులు మీసేవాకేంద్రంను సంప్రదించి పంటభీమా చేసుకోవాలని తెలిపారు. రైతులు తక్కువ నీటితో పండే పంటలు ఎంచుకోవాలి.పియండియస్ పద్ధతి ద్వారా విత్తనబంతులతో పంటలు పండించుకోవాలి. వర్షపునీటిని నిల్వచేసేలా ఫారంపాండ్లను నిర్మించుకోవాలి. ప్రకృతివ్యవసాయం చేయడం ద్వారా నేలలో తేమను నిల్వ ఉంచుకోవచ్చు. ఈ ఖరీఫ్ సీజన్ కి ఎల్ నినో వర్షాభావం ఉంటుంది. కాబట్టి జొన్నలు, సజ్జలు, కొర్రలు, కంది, అంతరపంటలు ఒకేపంట కాకుండా మిశ్రమ పంటలు వేసుకోవాలి. ఎపిఎఐయంయస్ 2.0 యాప్ ద్వారా మాత్రమే రైతులకు యూరియా డిఏపి అందజేయబడును అని తెలియజేశారు. ప్రత్తి , మొక్కజొన్న పంటను పరిశీలించి ప్రత్తిలో 19:19:19ను 5 -10 గ్రాములు లీటరు నీటికి మరియు మొక్కజొన్న పంటలో కత్తెరపురుగు నివారణకు క్లోరాంట్రనిలిప్రోల్ 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిఎ మణిశంకర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి శేషాద్రి ఆధ్వర్యంలో తోవి,మరియు ఏరిగేరి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కౌతాళం,జులై 14 ప్రజా జ్యోతి** మంగళవారం రోజున కౌతాళం మండలం లోని ఎరిగేరి మరియు తోవి గ్రామాల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది. ప్రస్తుత ఖరీఫ్ -2026 సీజన్ సంబంధించి పొలం పిలుస్తుంది కార్యక్రమం ఈరోజు నుంచి మొదలవుతుంది. ఈ కార్యక్రమంలో ముందుగా రైతుల పొలాల్లో సందర్శించి పొలాల్లోని పంటలకు తీసుకోవాల్సిన తగు చర్యలు గురించి చర్చించడం జరుగుతుంది. ఇందులో మొదటిగా రైతులకు పంటల భీమా గురించి చర్చించడం జరిగింది.ఆర్ డబ్ల్యు బి ఐ ఎస్,పిఎం ఎస్ బి వై క్రింద పంటల బీమా ప్రీమియం చెల్లించడానికి ఆర్డబ్ల్యుబిఎస్ కి జూలై 15వ తేదీ పీఎం ఎఫ్బి వై కి జూలై 31వ తేదీన చివరి తేదీగా నిర్ణయించడం జరిగింది. ఆర్డబ్ల్యుబిఎస్ కింద పత్తి పంట, వేరుశనగ పంట అదే విధంగా పీఎం ఎఫ్బి వై కింద ఇతర అన్ని పంటలు బీమా నమోదు చేసుకొనవలెను. రేపటితో చివరి తేదీ ఉన్నందున రైతులు ఉదయం ఏడు గంటల నుంచి 12:00 వరకు సాయంత్రం ఐదు నుంచి పది గంటల సర్వర్ సమస్య ఉండదు కాబట్టి రైతులు ఇది గమనించి రేపు తప్పనిసరిగా అందరు కూడా పత్తి పంటకు వేరుశనగ పంటకు ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. దీంతోపాటు రైతులు తమ పంట పొలాల్లో పత్తి పంట వాడు ముఖం పెట్టడం జరుగుతుంది కాబట్టి ప్రతి రైతు కూడా 19:19:19 ఐదు గ్రాములు చొప్పున లీటర్ నీటికి కలిపి నానో యూరియా ఒక లీటర్ కి 2ఎం ఎల్ నుంచి4ఎం ఎల్, నానో డి ఏ పి ఒక లీటర్ కి 2ఎం ఎల్ నుంచి 4యం ఎల్ ఎంఎల్ఏ చొప్పున 100 లీ. నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి. ఎకరాకు ఈ విధంగా చేస్తే పత్తి పంట దాదాపు 20 రోజుల వరకు ఎటువంటి వాడి ముఖం పట్టకుండా పంటను కాపాడుకోవచ్చు, పంటల బీమా చేసుకోవాలంటే ప్రతి రైతు ఫార్మర్ ఐడి కలిగి ఉండాలి కావున ప్రతి రైతు ఆర్ఎస్కె కేంద్రం నందు రైతు ఐడిని పొందగలరని ప్రతి రైతు కూడా ఫార్మర్ ఐడి ఉంటే తప్ప పంటల బీమా ఇతర సబ్సిడీ ఎరువులు గాని ఇంకా వివిధ రకాల వ్యవసాయ పనికి సంబంధించిన సబ్సిడీలు ఈ ఫార్మర్ ఐడి ద్వారానే మనం పొందగలుగుతాం. రైతులు ప్రస్తుత ఎలనినో పరిస్థితి గమనించి ఒక పంట విధానం కాకుండా పలు పంటల విధానంలో,అధిక సాంద్రత మరియు వివిధ పంటలను ఒకేసాలులో వేసే విధంగా మనం ముందుకెళ్లాలి,వివిధ పంటల విధానంలో ఒక పంట నష్టపోయిన ఇంకో పంట ఇన్సూరెన్స్ పంటగా మనకు ఆదాయాన్ని కాపాడుతుంది అనేది ముఖ్య ఉద్దేశం.

## తలారి పరశురాముడు ప్రథమ వర్ధంతి సందర్భంగా అన్నదానం




**గుంతకల్లు జూలై 14 (ప్రజా జ్యోతి):** శ్రీశ్రీ శ్రీలక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం ఆలయ వ్యవస్థాపకులు క్రీ! శే !తలారి పరశురాముడు ప్రథమ వర్ధంతి సందర్భంగా శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్నదాన సత్రం నందు ఉదయం 10 గంటలకు సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. జనం 01/01/72 మరణం 15/7/25 ఆయన సుదీర్ఘ కాలంలో ఎన్నో మంచి కార్యక్రమాలు మెడికల్ క్యాంపు, ఎంతోమంది పేద వాళ్లకు పెళ్ళిళ్ళకి దారి చూపించారు టీపీఆర్ ట్రస్ట్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు కుల మత భేదం లేకుండా బడుగు బలహీన వర్గాలకు ముందుండి దారి చూపించారు. చివరి క్షణాల్లో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం మరియు నిత్యా న్నదాన సత్రం నిర్వహించి ఆయన శ్రీలక్ష్మీనారాయణ స్వామి అనేక పూజాది కార్యక్రమాల్లో పాల్గొని స్వామి అమ్మవారి సేవలో నిరంతరం శ్రమించారు చివరకు ఆయన పాదాల చెంతనే కన్ను మూశారు. శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం మరియు నిత్య అన్నదాన ఆశ్రమాన్ని యధా విధంగా ముందుకు నడిపిస్తున్న తలారి శకుంతలమ్మ కి తేజ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు అనంతరం నిత్య అన్నప్రసాద వితరణ జరుగును తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధువు లు స్నేహితులు శ్రేయోభిలాషు లు పాల్గొని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుం టూ ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది అన్నదాన సేవకులు

## కాత్రేనికోన లో భూమి నుండి మంటలు



**కాత్రేనికోన ప్రజాజ్యోతి**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజక వర్గం కాత్రేనికోన మండల కేంద్రమైన కాత్రేనికోనలో మంగళవారం భూమి నుండి మంటలు వచ్చాయి. ఎంపీడీవో కార్యాలయానికి ఎదురుగా ఉన్న పంచాయతీ మాజీ నెంబర్ సత్యనారాయణ కు చెందిన స్థలం నుండి భూమి నుండి మంటలు వచ్చాయి. దీంతో వీరు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఫైర్ ఇంజన్ అక్కడకు చేరుకునే లోపు మంటలు వాటికవే ఆరిపోయాయని స్థానికులు తెలిపారు. అనంతరం అదే ప్రాంతం నుండి పొగలు వస్తున్నాయని చెప్పారు . ఈ విషయం తెలియటంతో తిలకించేందుకుస్థానికులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుంటున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## వైభవంగా పొన్నాడ జన్మదిన వేడుకలు



**ముమ్మిడివరం, ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం ముమ్మిడివరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ కన్వీనర్ మరియు మాజీ టిటిడి బోర్డు మెంబర్ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ముమ్మిడివరం నియోజకవర్గ పార్టీ ఆఫీసులో స్టేట్ పబ్లిసిటీ వింగ్ సెక్రటరీ వల్లభుని దొరబాబు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా మరియు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి పొన్నాడ సతీష్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలను కొనియాడుతూ, ఆయన నిరంతరం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని నేతలు ఆకాంక్షించారు. అనంతరం సేవా దృక్పథంతో ముమ్మిడివరం గవర్నమెంట్ హాస్పటల్ నందు చికిత్స పొందుతున్న రోగులకు పళ్ళు, బ్రెడ్, పాలు అందించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సేవా కార్యక్రమంలో ముమ్మీడివరం ఎంపీపీ కోలా బాబ్జి, కాత్రేనికోన జడ్పిటిసి నేల కిషోర్, కోన వెంకట శ్రీనివాసరావు, కాశి రామకృష్ణ, రాయపురెడ్డి జానకిరామయ్య, కోరసిక సత్తిబాబు, వేటుకూరి బోస్ రాజు, రెడ్డి శివన్నారాయణ, దొమ్మేటి అప్పారావు, నాత్ర వీర్రాజు, రామకృష్ణ రాజు, కాంద్రేగుల త్రిమూర్తులు, మట్టా సత్తిబాబు, వస్త్రాల వీరన్న, కర్రీ శ్రీను, రేకాడి వర్మ, మోకా రామారావు, పులిదిండి రాజేష్, బోనం చిన్ని, తాతాజీ తదితర ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గొల్లప్రోలులో ముమ్మరంగా దోమల నివారణ చర్యలు



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పురపాలక సంఘం పరిధిలోని సూరంపేట వీధుల్లో దోమల వ్యాప్తిని అరికట్టేం దుకు ముమ్మరంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం నేపథ్యంలో దోమలు వృద్ధి చెంది ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు.ఈ ఫాగింగ్ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాసులు స్వయంగా పాల్గొని సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు,దోమల నివారణకు వార్డుల్లో నిరంతరం బ్లీచింగ్ చల్లడం,ఫాగింగ్ చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ కె.రఘుప్రసాద్, శానిటరీ సెక్రటరీలు పారిశుధ్య సిబ్బంది పాల్గొని అన్ని వీధుల్లో ఫాగింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.

# సీజనల్ వ్యాధులపై పీహెచ్‌సీ సిబ్బంది అవగాహన



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలం (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు, మండల పరిధి వన్నెపూడి గ్రామంలో గొల్లప్రోలు గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) సిబ్బంది,ఆశా కార్య కర్తలు మంగళవారం విస్తృతంగా పర్యటించారు.వర్షాకాలం నేపథ్యంలో గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సంద ర్భంగా సిబ్బంది మాట్లాడుతూ వర్షాల వల్ల దోమలు వృద్ధి చెంది డెంగీ,మలేరియా, చికెన్ గున్యా వంటి వెక్టర్ కంట్రోల్ (దోమల ద్వారా వ్యాపించే) వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంద న్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా వారంలో ఒక రోజు 'ఫ్రైడే–డ్రైడే' (శుక్రవారం పొడి రోజు) తప్పనిసరిగా పాటిం చాలని,నిల్వ ఉన్న పాత నీటిని పారబోసి దోమల లార్వాలు పెరగకుండా చూసుకోవాలని కోరారు.జ్వరం,ఒంటి నొప్పులు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని ఆశ్రయించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిర్భయంగా మీసమస్యలు మాదృష్టికి తీసుకురావాలి!..

**అత్యవసర పరిస్థితులు ఎదురైతే హెల్ప్ లైన్ నెంబర్లు మీకోసం!..**

**మీభద్రగా మేముంటాం!..**

**ఎస్సై ఎస్.డి సాధిక్ !..**



వి.ఆర్.పురం,జులై14(ప్రజాజ్యోతి ప్రతినిధి)విద్యార్థినీలు మహిళా చట్టాలపై మహిళలకు హోక్కులపై, ప్రస్తుతం సీజనల్ వ్యాధులపై,10,వ తరగతి, ఉత్తీర్ణత తర్వాత,తీసుకోవాల్సిన జాగ్రత్త లు,మీరు తీసుకుంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయని వరరామచంద్రా పురం, సబ్ ఇన్స్పెక్టర్, (ఎస్సై)ఎస్.డి సాధిక్, స్పష్టం చేశారు. మంగళవారం, రేఖ పల్లిలోని కే.జీ.బి.వి స్కూల్, నందు మహిళా చట్టాలు "మరియు" సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై, రేఖపల్లి పి.హెచ్.సి,వైద్యు లు డాక్టర్ నీలుఫర్, జూనియర్ కళాశా ల ప్రిన్సిపాల్ నాగుల్ మీరా, అధ్యక్షతన అవగాహన కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై ఎస్.డి సాధిక్, మాట్లాడుతూ, చట్టాలు తెలుసుకోవాలని,ఇప్పటినుండే అవగాహన కలిగిఉండాలని సూచించారు. బారతదేశంలో మహిళల భద్రత, సమానత్వం సాధికారత కోసం రాజ్యాంగంలో హోక్కులు మీ కోసం అనేకం ఉన్నాయని వివరించారు.శక్తి యాప్ వినియోగం, అత్యవసర హెల్ప్ లైన్ సేవలు అందరూ వినాలని విజ్ఞప్తి చేశారు.మహిళలు, బాలికలు ఏలాంటి అత్యవసర పరిస్థితు లు ఎదురైనా ధైర్యంగా ఉండాలని, చెప్పారు.మీకోసం హెల్ప్ లైన్ నెంబర్లు 112,181, 1930, 1098, సంప్రదించాలని కోరారు. స్టూడెంట్స్,పై జరిగేవేధింపులు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, వంటి సామాజిక సమస్యలు అరికట్టడంలో,మీసహాకారం మాకు అందిస్తే, మీభద్రతకు మేముఅండగా ఉంటామని పేర్కొన్నారు.మీరు ఎదుర్కొనే సమస్యలు నిర్భయంగా మాదృష్టికి తీసుకు రావాలని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ రక్షణగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగుల్ మీరా, మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యావకాశాలు సద్వినియోగం చేసుకోవాలని,భవిష్యత్ ప్రణాళికలు సిద్ధంచేసుకొని, ఇష్టపడిచదివి కెరీర్ నిఅద్భుతంగా ఆవిష్కరించు కోవాలని సూచించారు. పక్కాప్రణాళికతో కెరీర్ మలుచుకొంటే జీవితంలో మంచి పొజిషన్ గ్యారెంటీఅని వివరించా రు. రేఖపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, మాట్లాడుతూ విద్యార్థునుల ఆరోగ్య రక్షణ, వ్యక్తిగత శుభ్రత, పోషకాహారం, తప్పకుండా కావాలని,సూచించారు.ప్రభుత్వం అందించే మంచి ఆహారాన్ని తీసుకొవాలని చెప్పారు.ఈ అవవాహన కార్యక్రమంలో కే.జీ.బి.వి, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యలపై రాజీలేని పోరాటం:ఎస్ఎఫ్ఐ

**మండల నూతన కమిటీ ఎన్నిక**

**మండల అధ్యక్షుడిగా మల్లయ్య, కార్యదర్శిగా ఉచ్చిరప్ప**




**హోళగుంద, జూలై 14, ప్రజా జ్యోతి న్యూస్ –** విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) నిరంతరం పోరాడుతుందని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, మాజీ నా యకుడు నాగరాజు తెలిపారు. హో లుగుంద మండల కేంద్రంలో నిర్వ హించిన ఎస్ఎఫ్ఐ మండల జనరల్ బాడీ సమావేశంలో నూతనక మిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**16 మందితో నూతన మండల కమిటీ:**

హోలుగుంద మండల ఎస్ఎఫ్ఐ నూతన కమిటీని 16 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు ప్రకటించారు. మండల అధ్యక్షుడు: మల్లయ్య మండల కార్యదర్శి: ఉచ్చిరప్ప మండల ఉపాధ్యక్షులు: ప్రకాష్, ఆనంద్, యశ్వంత్ మండల సహాయ కార్యదర్శులు: గాదలిం గప్ప, అనిల్ కుమార్ కమిటీ సభ్యులు: మరో 11 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

**సమస్యలపై రాజీలేని పోరాటం:**

అనంతరం నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. రాష్ట్ర, జిల్లా కమిటీల పిలుపు మేరకు మండలంలో విద్యార్థి సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తామన్నారు. ముఖ్యంగా హోలుగుంద మండలంలోని సంక్షేమ హాస్టళ్ల వసతుల కల్పన కోసం, ఆదోని మెడికల్ కళాశాల పనులను వెంటనే ప్రారంభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని, స్థానిక విద్యా రంగ సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, నరసింహ, సంజయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్వా రైతుల పొట్టగొట్టి.. జగన్ గారి పర్యటనపై అచ్చెన్నాయుడు విషం చిమ్మడం సిగ్గుచేటు!

**దిబివైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి .. కాశి రామకృష్ణ...**

బి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం రాష్ట్రంలో ఆక్వా రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేసి, రైతుల పొట్టగొడుతున్న కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే మంత్రి అచ్చెన్నాయుడు.. జగన్ భీమవరం పర్యటనపై విషం చిమ్ముతున్నారు... ఆక్వా రైతులకు మద్దతుగా నిలిచేందుకు జగన్ వెళ్తుంటే, దానిని 'రాజకీయ డ్రామా' అని అచ్చెన్నాయుడు మాట్లాడటం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం.. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ. 1.50 కే అందించి అండగా నిలబడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సబ్సిడీని ఎందుకు అటకెక్కించారు? రైతులకు కరెంట్ బిల్లుల భారం ఎందుకు మోపారు?ధరలు ఎందుకు పతనమయ్యాయి?: ఆక్వా ఫీడ్, మందుల ధరలు అడ్డగోలుగా పెరిగిపోతుంటే.. చెరువుల్లోనే టన్నుల కొద్దీ రొయ్యలు, చేపలు కుళ్ళిపోతుంటే ప్రభుత్వం ఏం చేస్తోంది? వ్యాపారులు సిండికేట్‌గా మారి దోచుకుంటున్నా ఎందుకు చోద్యం చూస్తున్నారు?ఎన్నికల హామీలు శీఏమయ్యా యి?: ఎన్నికల ముందు ఆక్వా రంగానికి స్వర్ణయుగం తెస్తామని గప్పాలు కొట్టి, అధికారంలోకి వచ్చాక రైతులకు మొండిచేయి చూపించింది నిజం కాదా?వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భీమవరం వెళ్లి ఆక్వా రైతుల కష్టాలను ప్రత్యక్షంగా చూసి, వారి తరపున పోరాటం చేస్తారని ప్రకటించగానే కూటమి ప్రభుత్వ గుండెల్లో వణుకు మొదలైంది. తాము చేసిన తప్పులు, వైఫల్యాలు ఎక్కడ బయటపడతాయో ననే భయంతోనే అచ్చెన్నా యుడు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారు.రైతుల సమస్యలను పరిష్కరించడం చేతకాని ఈ ప్రభుత్వం, ప్రతిపక్షం ప్రశ్నిస్తే బురదజ ల్లడమే పనిగా పెట్టుకుంది. అచ్చెన్నాయుడు. సోషల్ మీడియాపై పడి ఏడవడం కాదు, దమ్ముంటే క్షేత్రస్థాయి కి వచ్చి ఆక్వా రైతుల సమస్యలు తీర్చండి. లేనిప క్షంలో ఆక్వా రైతులు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయనరు



# రైతుల పంట బీమా ప్రీమియంను ప్రభుత్వమే భరించాలి

బీమా చెల్లింపు గడువును పొడిగించాలి

----- సి ఐ టి యు డిమాండ్

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన సీఐటీయూ నాయకులు



**హోళగుంద, జూలై 14, ప్రజా జ్యోతి న్యూస్ –** ఎల్ నినో ప్రభావంతో కేంద్ర, రాష్ట్రాల్లో ఏర్పడిన అనవృష్టి (కరువు) పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వమే పంట బీమా ప్రీమియం మొత్తాన్ని భరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి సి.నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండల తహసీల్దార్ లక్ష్మీరాజు కు సీఐటీయూ ఆధ్వర్యంలో ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ.. ప్రస్తుతం వర్షాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి కష్టకాలంలో రైతులపై అదనపు భారం పడకుండా, వారి నుంచి ప్రీమియం రూపంలో ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా ఉచిత పంట బీమా ను అమలు చేయాలని కోరారు.గతంలో పంట బీమా ప్రీమియంను ప్రభుత్వమే చెల్లించేది. కానీ ప్రస్తుతం పత్తి పంటకు ఎకరాకు 2,000 చొప్పున ప్రీమియం కట్టాల్సి రావడం రైతులకు మోయలేని భారంగా మారింది. అలాగే బ్యాంకుల్లో క్రాప్ ఇన్సూరెన్స్ కింద రుణం తీసుకున్న వారికి కూడా ఎలాంటి భారం లేకుండా ఆప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలన్నారు.

**ఉచిత పంట బీమా:** కరువు కోరల్లో చిక్కుకున్న రైతులకు ఊరటనిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంట బీమా సదుపాయాన్ని పునరుద్ధరించాలి.

**గడువు పొడిగింపు:** ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంట బీమా చెల్లింపుల చివరి తేదీ గడువును ప్రభుత్వం మరికొంత కాలం పొడిగించాలి.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మణికంఠ, దుర్గప్ప తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో అగ్నిప్రమాదం

: తాటాకిల్లు పూర్తిగా దగ్ధం

బాధితురాలికి రెడ్ క్రాస్, జనసేన నాయకుల ఆసరా

ఘటనా స్థలాన్ని పరిశీలించిన తహసిల్దార్



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు పట్టణ పరిధిలోని ఎస్సీ పేటలో మంగళవారం ఉదయం ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఒక వృద్ధురాలికి చెందిన తాటాకిల్లు పూర్తిగా కాలి బూడిదైంది. స్థానిక ఎస్సీ కాలనీ రెండవ వార్డుకు చెందిన పట్టా మాణిక్యం అనే వృద్ధురాలు తన తాటాకు ఇంట్లో ఒంటరిగా నివాసం ఉం టోంది. మంగళవారం ఉదయం ఆమె పనిమీద బయటకు వెళ్లిన సమయంలో, ఇంట్లో ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మం టలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలోనే మంటలు ఇల్లంతా వ్యాపించాయి. ఈ ప్రమాదంలో మాణిక్యం నివాసగృహం పూర్తిగా కాలిపోయింది ఇంట్లో ఉన్న గృహోపకరణ వస్తువుల తో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు వంటి అత్యంత ముఖ్య మైన ప్రభుత్వ ధ్రువీకరణ పత్రాలన్నీ అగ్నిఆహుతయ్యాయి. చేతికందిన సర్వస్వం కోల్పోవడంతో బాధితురాలు మాణిక్యం తీవ్ర ఆవేదనకు గురై కన్నీరుమున్నీరైంది.

**అధికారుల పరిశీలన – తక్షణ సాయం**

ప్రమాద సమాచారం అందుకున్న తహసిల్దార్ వెంకట భాస్కర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, వీఆర్వో మంగతాయా రు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నారు. కాలిపోయిన ఇంటిని పరిశీలించి, ప్రమాదం జరిగిన తీరును బాధితురాలిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రెడ్ క్రాస్ సంస్థ తరపున బాధితురాలికి ఒక బియ్యం ప్యాకెట్, మూడు చీరలు, రెండు దుప్పట్లు, వంట సామాగ్రిని అధికారులు తక్షణ సాయంగా అందజేశారు.

**రాజకీయ నాయకుల పరామర్శ**

జనసేన పార్టీ నాయకులు బస చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు, మాజీ కౌన్సిలర్ బెందుకుర్తి సత్తిబాబు తదితరులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. బాధితురాలిని పరామర్శించి, ఆమెకు వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే ప్రభుత్వ పరంగా తగిన నష్టపరిహారం అందేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తీవ్ర విషాదం:

కాపు ఉద్యమ నేత



ముద్రగడ పద్మనాభం కన్నుమూత ఆంధ్రప్రదేశ్ రాజకీయా ల్లో సుదీర్ఘ ప్రస్థానం కలిగిన సీనియర్ నాయకుడు, కాపు ఉద్యమ సారథి ముద్రగడ పద్మనాభం (ముద్రగడ పద్మనాభ రెడ్డి) మంగళవారం (జూలై 14, 2026) కన్నుమూశారు. గత కొంతకాలంగా శ్వాసకోశ మరియు కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన వయస్సు 73 సంవత్సరాలు. ముద్రగడ మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు.1953 జనవరి 22న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో ఒక రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబంలో ముద్రగడ జన్మించారు. ఆయన తండ్రి వీర రాఘవరావు గతంలో స్వతంత్ర ఎమ్మెల్యేగా పనిచేశారు. సవాల్ – పేరు మార్పు: 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్‌ను ఓడించకపోతే తన పేరు మార్చుకుంటానని ముద్రగడ సవాల్ చేశారు. ఎన్నికల ఫలితాల అనంతరం తన సవాల్‌కు కట్టుబడి, ఆయన తన పేరును అధికారికంగా "ముద్రగడ పద్మనాభ రెడ్డి"లిగా మార్చుకుని వార్తల్లో నిలిచారు.ఆయన తన రాజకీయ జీవితంలో 4 సార్లు శాసనసభ్యుడిగా (మీూా) విజయం సాధించడమే కాకుండా, కాకినాడ నియోజకవర్గం నుండి ఒకసారి లోక్‌సభ సభ్యుడిగా (ఫ్రీ) కూడా ప్రాతి నిధ్యం వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేర్వేరు ప్రభుత్వాల హయాంలో ఆయన మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు.తన సుదీర్ఘ ప్రస్థానంలో తెలుగుదేశం పార్టీ (ఒఖా), కాంగ్రెస్, మరియు భారతీయ జనతా పార్టీ (దీజీూ) లలో క్రియాశీలకంగా పనిచేశారు. 2014 తర్వాత కొంత కాలం తటస్థంగా ఉండి, 2024 మార్చి 16న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు.కాపు రిజర్వేషన్ల ఉద్యమం కాపు సామాజిక వర్గాన్ని వెనుకబడిన తరగతుల (దీజ) జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో ముద్రగడ చేసిన పోరాటాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయాయి. ముఖ్యంగా 2016 లో కిర్లంపూడిలోని తన నివాసంలో ఆయన చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష, ఆ సమయంలో నిర్వహించిన "కాపు ఐక్య గర్జన" సభ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను కుదిపేసాయి. ఒక వర్గం హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది

# ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో వీరనారాయణపురంలో త్రాగునీటి మోటర్ ఏర్పాటు

**బ్రహ్మంగారిమఠం –ప్రజా జ్యోతి జులై 14** మండల కేంద్రంలోని వీరనారాయణపురం లో గత నాలుగు రోజులుగా త్రాగునీటి బోరు చెడిపోవడంతో త్రాగునీటి కోసం వీరనారాయణ పురం గ్రామస్తులు నాలుగు రోజులుగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న సొసైటీ ప్రెసిడెంట్ సాంబశివారెడ్డి తాత్కాలికంగా నీళ్ల ట్యాంకులతో నీళ్లను అందించడం జరిగింది.అయితే స్థానిక మండల నాయకుడు ఎస్సార్ శ్రీనివాసులురెడ్డి చొరవ చూపి శాశ్వత పరిష్కారంగా మోటర్ ను రిపేరు చేయించి మంగళవారం ఉదయం బిగించడం జరిగింది.దీంతో గత నాలుగు రోజులుగా నీటి కోసం అవస్థలు పడుతున్న వీరనారాయణపురం గ్రామస్తులు తిరిగి మోటారు బిగించడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో పాదయాత్ర

--సర్పవరం నుంచి పిఠాపురం పాదగయ వరకు పాదయాత్ర

--జనసైనికులు,వీర మహిళలతో కలిసి పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే తనయుడు పంతం సందీప్





**కాకినాడ జిల్లా జూలై 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** జనసేన పార్టీ అధ్యక్షుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముంబైలో భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు, పాదయాత్ర నిర్వహించారు. ముందుగా సర్పవరం జంక్షన్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే పంతం నానాజీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, డివిజన్లకు చెందిన జనసేన నాయకులు, జనసైనికులు,వీరమహిళలతో కలిసి ఆయన తనయుడు పంతం సందీప్ సర్పవరం నుంచి పిఠాపురంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాదగయ వరకు పాదయాత్ర చేపట్టారు.పాదయాత్ర ముగిసిన అనంతరం పాదగయలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పంతం సందీప్ మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా పూర్తి ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షిస్తూ జనసైనికులు,వీరమహిళలతో కలిసి ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు.పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాసేవలో తిరిగి చురుకుగా పాల్గొనాలని ప్రార్థించినట్లు చెప్పారు.

# అవసరమైతే రేఖపల్లి పి.హెచ్.సి,పరిధిలో!.. ప్రతీగ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తాం!..

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్!..

డాక్టర్ పృధ్వీ!..







**వి.ఆర్.పురం,జులై14 (ప్రజాజ్యోతి ప్రతి నిధి)**ఏజెన్సీలోని ప్రతీగ్రామం లో అవసరమైతే ప్రత్యేక శ్రద్ధ తీసు కొని మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని రేఖపల్లి పి.హెచ్.సి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నీలుఫర్, స్పష్టం చేశారు. మంగళవారం, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సోడేపాడ్, ధరభలంక, సున్నంమ ట్కా, వెంకంపాలెం, గ్రామాల్లో ఇంటింటి "ఫీవర్ సర్వే"చేశామని వివరించారు.ఆర్. డి.టి, టెస్టులు చేశామని,ఫీవర్ కేసులు గుర్తించా మని, వారికి మందులు ఇచ్చామని తెలిపారు. మెడికల్ క్యాంప్స్ కూడా నిర్వహించడం జరిగిదన్నారు. మలే రియా, డెంగ్యూ, గురించి హావగాహాన కల్పిచామని,జాగ్రత్తలు వివరించామని పేర్కొన్నారు. ఉమ్మడివరం యధావిధిగా మెడికల్ క్యాంపు నిర్వహణ, ఓడోమస్ ఆయిట్మెంట్స్,డిస్ట్రిబ్యూషన్ చేయటం జరిగిందని, చెప్పారు.ఈ కార్యక్రమంలో,డాక్టర్ పృధ్వీ,పి.హెచ్.ఎన్ భద్రకాళి,హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# గురువులకు ఘన సన్మానం





**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పెద్దవడుగూరు మండలానికి గర్వకారణమైన విద్యార్థిని కె. జయశ్రీకి అభినందనలు గురువులకు ఘన సన్మానం అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థిని కె. జయశ్రీ (తండ్రి: ఆచారి) 2025 --2026 ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 600 మార్కులకు గాను 590 మార్కులు సాధించి మండలానికే గర్వకారణంగా నిలిచింది.ఈ అరుదైన విజయాన్ని గుర్తిస్తూ, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న విద్యార్థిని కె. జయశ్రీకి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థిని తండ్రి ఆచారిని శాలువాతో ఘనంగా సన్మానించి కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు. అదేవిధంగా, జయశ్రీని రాష్ట్ర స్థాయి ప్రతిభావంతురాలిగా తీర్చిదిద్దిన గురువులను సత్కరించారు. "గురువు లేకపోతే విద్య లేదు; విద్యతోనే ఉన్నత విజయాలు సాధ్యమవుతాయి" అనే సందేశంతో కేజీబీవీ ప్రిన్సిపాల్ ఉషా మేడం, ఒఆ రాఘవేంద్రప్ప , ఎంఈఓలు గురు ప్రసాద్ రాముడు సార్ ని సాకే గోవింద్ చేతుల మీదుగా శాలువాలు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుగొండ చంద్రయ్య గుత్తి మార్కెట్ శీన మిడుతూరు రామకృష్ణ విద్యార్థుల విజయాలను ప్రోత్సహించడం, గురువుల సేవలను గుర్తించి గౌరవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని పలువురు అభిప్రాయపడ్డారు.

# నూతన టెక్నాలజీ ద్వారా!..బూరుగువాడ డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమం!..






**వి.ఆర్.పురం.జులై14(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఉప ముఖ్యమంత్రి, అటవీ,పర్యావరణ శాఖమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీడ్ బాల్స్ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం, చింతూరు అటవీ డివిజన్ పరిధిలోని, వరరామ చంద్రాపురం, రేంజ్, బూరుగువాడ సెక్షన్‌లోని బూరుగువాడ బీట్‌లో డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమాన్ని అటవీశాఖ అధికారులు నిర్వహించారు. ఈసందర్భంగా డి. రవీంద్రనాథ్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్, డివిజనల్ అటవీ శాఖాధికారి, చింతూరు,కె. రాఘవరావు,ఎస్ ఎఫ్ ఎస్, సబ్-డివిజనల్ అటవీ శాఖాధికారి,కూనవరం, ఎస్. రామకృష్ణ, అటవీ క్షేత్రాధికారి, వి.ఆర్.పురం పాల్గొని డ్రోన్ ద్వారా సీడ్ బాల్స్ వెదజల్లే కార్యక్రమాన్ని చేపట్టారు. బూరుగువాడ బీట్‌లో 18,000 సీడ్ బాల్స్ మరియు దారపల్లి బీట్‌లో 18,000 సీడ్ బాల్స్,మొత్తం 36,000 సీడ్ బాల్స్ డ్రోన్ ద్వారా వెదజల్లారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఆధునిక డ్రోన్ సాంకేతికతను వినియోగించి చేరుకోలేని కొండ ప్రాంతాల్లో సీడ్ బాల్స్‌ను వెదజల్లడం ద్వారా, సహజ వృక్ష సంపదను పెంపొందించడం పచ్చదనాన్ని విస్తరించడం,జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడం ఈకార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. వర్షాకాలాన్ని సద్వినియోగం చేసుకొని, స్థానిక పరిస్థితులకు అనుకూలమైన వివిధ జాతుల విత్తనాలతో, తయారు చేసిన సీడ్ బాల్స్‌ను విస్తృతస్థాయిలో వెదజల్లడం ద్వారా, భవిష్యత్తులో అటవీ విస్తీర్ణంపెరిగి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.పురం రేంజ్‌కు చెందిన ఎమ్. శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్,జీడిగుప్ప సెక్షన్, ఎమ్.రాధ, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, బూరుగువాడ సెక్షన్, ఆర్ హరీష్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, బూరుగువాడ బీట్, పి.భాస్కర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దారపల్లి బీట్, బేస్ క్యాంప్ హెల్పర్లు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని పంతం సందీప్ పాదయాత్ర

## చిత్రాడ గ్రామంలో ఘన స్వాగతం పలికిన జనసేన శ్రేణులు, వీర మహిళలు





**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శస్త్ర చికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పాదయాత్ర నిర్వహించారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో పంతం సందీప్ ఈ పాదయాత్రను చేపట్టారు. సర్పవరం జంక్షన్‌లోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ప్రారంభమైన ఈ యాత్ర పిఠాపురంలోని పాదగయ శ్రీ కుక్కుటేశ్వర స్వామి క్షేత్రం వరకు కొనసాగింది.పాదయాత్ర పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామానికి చేరుకోగా, జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు శ్రీ పంతం సందీప్ మంగళహారతులు ఇచ్చి, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.

### అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని, యథావిధిగా ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షిస్తూ చిత్రాడ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులు పవన్ కళ్యాణ్ పై ఎల్లప్పుడూ ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రను ముందుకు కొనసాగించారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకీ జగదీష్, పిఠాపురం మండలం వైస్ ప్రెసిడెంట్ నిమ్మన దుర్గ బాబు, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ ప్రత్యేక ఆహ్వానితులు గంజి గోవిందరాజు పాల్గొన్నారు. అలాగే జనసేన గ్రామ వైస్ ప్రెసిడెంట్ దేశిరెడ్డి సతీష్, కర్రి దుర్గాప్రసాద్, ఆకుల దుర్గ, జనసేన గ్రామ వార్డ్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, పిఠాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయంగా నాపై బురద జల్లడానికే అసత్య ఆరోపణలు

-పైలా సుభాష్ చంద్రబోస్

--"తప్పు చేయలేదు.. భయపడను..న్యాయ పోరాటం చేస్తా"

--జగనన్న కాలనీలో పన్నుల పేరుతో అక్రమ వసూళ్లు బయటపెడతాననే తప్పుడు కేసులు

--ఏలేశ్వరంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలను ఇకపై ఎండగడతా

--బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పైలా సుభాష్ చంద్రబోస్..



**కాకినాడ జిల్లా జూలై 14 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**తనపై రాజకీయ బురద జల్లడానికే తప్పుడు ఆరోపణలు చేస్తూ అక్రమ కేసులు పెడుతున్నారని,సోమవారం కాకినాడలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో అసత్య ప్రచారాలు చేసారని ఏలేశ్వరం మున్సిపాలిటీకి చెందిన బీజేపీ నాయకులు పైలా సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు.మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలో పన్నుల పేరుతో కొంతమంది నాయకులు చేస్తున్న అక్రమ వసూళ్ల వ్యవహారం బయటపడుతుందనే ఉద్దేశంతోనే తనపై తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు.తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని,సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని వాస్తవాలు వెలుగులోకి వస్తాయని,న్యాయం జరుగుతుందని తెలిపారు.తాను ఎలాంటి తప్పు చేయలేదని,ఎవరికి భయపడేది లేదని స్పష్టం చేశారు.ఏలేరు కాలువలో అప్పన్నపాలెం బ్రిడ్జి వద్ద జెసిబిలతో ఇసుక తీసిన గోతులలో ఒకరు ప్రాణం కోల్పోతే పట్టించుకున్నవారే లేరని దుయ్యబట్టారు.కొంతమంది రాజకీయ లబ్ధి కోసమే పార్టీలు మారుతూ నీతులు చెబుతున్నారని ఆరోపించారు.తనపై వచ్చిన ఆరోపణలపై న్యాయ పోరాటం చేస్తానని పేర్కొన్నారు.ఇకపై ఏలేశ్వరం మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి,అక్రమాలను ఆధారాలతో ప్రజల ముందుకు తీసుకొస్తానని పైలా సుభాష్ చంద్రబోస్ అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ లో పాల్గొన్న బొరగం, శ్రీనివాస్

నఖీమ్, నయీమ్ లకు ఆర్థిక సహాయం అందించిన మండల అధ్యక్షులు అశోక్







**వేలేరుపాడు : 14 జూలై వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** వేలేరుపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు చేతుల మీదుగా లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) చెక్కులను మోతుకూరి నరసింహారావు యొక్క వారి కుటుంబ సభ్యులకు అందించారు, అనంతరం, గతవారం అగ్ని ప్రమాదంలో ఇల్లు కాలిపోయిన మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ నఖీమ్ మరియు నయీమ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఇలా కాలిపోవడం దురదృష్ట కరమన్నారు ఏపీ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ముందు మండల అధ్యక్షులు నఖీం మరియు నయీమ్ సోదరుల ఇంటిని కార్యకర్తలతో కలిసి చూసి వారికీ కొంత ఆర్థిక సహాయం అందచేశారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీఅధ్యక్షులు అమరవరపు అశోక్, మండల ప్రధాన కార్యదర్శి కట్టశీ రాంబాబు, టీడీపీ సీనియర్ నాయకులు కొమ్మన వెంకటేశ్వరావు, తెలుగు యువత అధ్యక్షులు కోటిపల్లి ముత్యాలరావు,మండల నాయకులు కరుటూరి రాధాకృష్ణ, బేతి శ్రీను,గోపు పెంటరావు, తాళ్లపూడి హరిబాబు, సలీమ్, చిట్టీపోతుల పోషి బాబు,కుక్కునూరు సత్యనారాయణ అమరవరపు వెంకన్న, కురి మెళ్ళ కృష్ణ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ద్వారా నాణ్యమైన సేవలు అందించాలి

: కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్



కాకినాడ (ప్రజా జ్యోతి) అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన సేవలను అందించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధిర ప్రసాద్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రియ కూడా పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలపై వారు సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. కేంద్రాలకు వచ్చే చిన్న పిల్లలకు ఆటపాటల ద్వారా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను నేర్పించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో పారదర్శకత, నాణ్యత పెంచేందుకు ప్రతి మాసం మూడో వారంలో తప్పనిసరిగా తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సేవలందిస్తున్న అంగన్వాడీల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## బసవతారకం ఉచిత ఇండో, అమెరికన్ క్యాన్సర్ శిబిరం ప్రారంభోత్సవం,



డోన్ ( ప్రజా జ్యోతి) జూలై 14 నంద్యాల జిల్లాడోన్ పట్టణంలోని క్లబ్ హౌస్ ప్రాంగణంలో డోన్ శాసనసభ్యులుకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ,బసవతారక్ ఇండో-- అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రాయలసీమ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ (స్క్రీనింగ్) శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులుకోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నియంత్రించవచ్చని ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రజారోగ్య పరిరక్షణలో బసవతారక్ ఇండో--అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ తరహా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యేహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు కూటమనాయకులు పాల్గొన్నారు,

## ఈనెల 17న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు వాహనాల వేలంపాట..

కంబదూరు జూలై 14:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్, కంబదూరు మండల కేంద్రంలోని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ నందు గతంలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలు ఒకటి అప్పే ఆటో, రెండు మోపెడ్ ఎక్సెల్ వాహనాలకు ఈనెల అనగా జూలై 17 న(శు క్రవారం) ఉదయం 10:30 గంటలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ సునీల్ కుమార్, మంగళవారం మీడియాకు తెలిపారు. ప్రోహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్, అనంతపురం వారి ఆదేశాల మేరకు వేలంపాట కార్యక్రమం చేపడుతున్నామని వారు చెప్పారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, జిరాక్స్ తీసుకుని ధరావత్తుగా 3000 రూపాయలు చెల్లించి టోకెన్ పొందాలన్నారు. వేలం పాటలో వాహనాలు పొందిన వారు అందుకు సంబంధించిన మొత్తం జీఎస్టీ అమౌంట్ చెల్లించి వాహనాలను తీసుకెళ్లాల్సి ఉంటుందని వారు తెలియజేశారు.

## 57, 60వ డిస్ట్రిబ్యూటరీ కాలువలపై ముమ్మరంగా రస్తా పనులు...!



హోళగుంద, జూలై 14, ప్రజా జ్యోతి న్యూస్ తుంగభద్ర దిగువ కాలువ కింద ఉన్న పంట పొలాలకు వెళ్లే రైతులకు త్వరలోనే రవాణా కష్టాలు తీరనున్నాయి. 57వ డిస్ట్రిబ్యూటరీ కాలువపై రైతులు తమ పొలాలకు సులభంగా వెళ్లేందుకు వీలుగా రస్తా నిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టామని ఎల్ఎల్సి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ తెలిపారు.మంగళవారం ఆయన ఇరిగేషన్ అధికారులతో కలిసి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ.. రైతులు తమ పంట పొలాలకు ఎద్దుల బండ్లు, ట్రాక్టర్ల ద్వారా ఎరువులు, విత్తనాలను తరలించడానికి పడుతున్న ఇబ్బందులను గుర్తించి, ఈ రస్తా నిర్మాణానికి ఇరిగేషన్ అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. 57వ డిస్ట్రిబ్యూటరీ పరిధిలో 900 మీటర్ల రస్తా నిర్మాణం కోసం ఇరిగేషన్ అధికారులు రూ.6 లక్షల 9 వేల నిధులు మంజూరు చేశారు. రైతుల శ్రమశక్తి: మిగిలిన 450 మీటర్ల మేర రస్తా నిర్మాణాన్ని రైతులందరూ ఒకతాటిపైకి వచ్చి, సొంత భాగస్వామ్యంతో శ్రమదానం చేసి పూర్తి చేసుకోవడం విశేషం.ఇదే బాటలో 60వ డిస్ట్రిబ్యూటరీ కాలువ గట్టుపై కూడా రైతుల విన్నపం మేరకు 800 మీటర్ల పొడవునా మరో రస్తాను ఏర్పాటు చేసినట్లు చైర్మన్ తెలిపారు.పనుల పరిశీలనలో భాగంగా ఇరిగేషన్ డిఈ షఫీ, ఏఈ ఈశ్వర్ మాట్లాడుతూ.. రైతుల అవసరాలు, వారి అభిప్రాయాలకు అనుగుణంగానే ఈ కాలువ గట్లపై రస్తా పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, వీలైనంత త్వరగా ఈ రహదారులను రైతులకు అందుబాటులోకి తెస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు మిక్కిలినేని శ్రీనివాసరావు, గోవిందరెడ్డి తదితరులు పాల్గొని పనుల పురోగతిని పర్యవేక్షించారు. కాలువ గట్లపై రస్తా ఏర్పాటు అవుతుండటంతో స్థానిక రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది.

# లోగోను ఆవిష్కరించిన డోన్ ఎమ్మెల్యే కోట్ల





డోన్(ప్రజాజ్యోతి) జూలై 14 నంద్యాల జిల్లా డోన్ టౌన్ లో మంగళవారం ఉదయం డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి, రిజిస్టర్ నెంబర్121,అధికారిక లోగోను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియానాలుగో పిల్లర్ లాంటిది, అత్యంత కీలకమైన బాధ్యతను నిర్వహిస్తోందని సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని నిష్పక్షపాతంగా ప్రజలకు చేరవేయడమే కాకుండా, ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసి ప్రభుత్వం,ప్రజల మధ్య వారధిగా జర్నలిస్టులు నిలిచారు,జర్నలిస్టులు ఎన్నో సవాళ్లు, ఒత్తిళ్ల మధ్య తమ వృత్తి ధర్మాన్నినిర్వర్తిస్తూ ప్రజలకు వాస్తవాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. వారి సేవలు సమాజానికి ఎంతో అవసరమని జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాలు ఎప్పుడు సానుకూలంగానే ఉంటాయని, సంక్షేమం, భద్రత, వృత్తిపరమైన హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల పరిరక్షణ సమితి రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సామాజిక భద్రత కోసం కృషి చేస్తోందన్నారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చలు జరిపి, జర్నలిస్టుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని తెలిపారు.ప్రతి జర్నలిస్టుకు అండగా నిలిచి, సంస్థను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర కార్యదర్శి వలస రామకృష్ణ, నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు సలిందరు శ్రీనివాసులు, డోన్ మండల అధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోటికేయ హరికృష్ణ, శేషుమనిగౌడు, సీనియర్ నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు, ఆంధ్ర ప్రదేశ్ జర్నలిస్టు పరిరక్షణ సమితి కమిటీ గౌరవఅధ్యక్షుడుసాక్షి విజ్ఞన్న, సలహాదారుడు లక్ష్మీనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు శివరామయ్య ఆచారి, అధ్యక్షుడు వడ్డేనాగరాజు రాష్ట్ర, నియోజకవర్గ సెక్రటరీలు, విజయ్, సుధాకర్, ప్రసాద్, రాష్ట్ర నియోజకవర్గ కోశాధికారులు శ్రీనివాసులుయాదవ్, జయాకర్, ఉపాధ్యక్షులు మనిధర్, కార్యవర్గ సభ్యులు, కమిటీ నెంబర్లు,యూగంటి, జెర్మియ, రంగన్న గౌడ్, మోహన్, మహేష్,గిరి, జంగాలరాజు, ప్రుధ్వి, కేశవ్, మొదలగుజర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారుఅనితెలిపారు,

## తెలుగుదేశం పార్టీ పోలేట్ బ్యూరో సభ్యలుగా ఎన్నుకోవడం పట్ల నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటి సభ్యులు బోధనం బాలనాగన్న హర్షం వ్యక్తం చేశారు

### బీసీ .జనార్దన్ రెడ్డిని



నంద్యాల:జూలై=14 (ప్రజాజ్యోతి) నంద్యాల జిల్లా బనగానపల్లె శాసనసభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మౌలిక సదుపాయాలు, మరియు పెట్టుబడులు, మరియు రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మాత్యులు ప్రస్తుత తెలుగుదేశం పార్టీ పోలేట్ బ్యూరో సభ్యులుగా ఎన్నుకోవడం పట్ల నంద్యాల జిల్లా విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు భోధనం. బాల నాగన్న హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బనగానపల్లె గడ్డ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములు వారు నడయాడిన గడ్డ అని ఆ గడ్డమీద పుట్టిన మన ప్రియతమ నాయకుడు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి ఎంతో పుణ్యం చేసుకున్నాడని అందుచేతనే ఇంతవరకు బనగానపల్లె నియోజకవర్గం లోని ఎంత మంది రాజకీయ నాయకులు పుట్టిన పెరిగిన రాజకీయం చేసిన ఒక్కరు కూడా మంత్రిగాని, మరియు పొలిట్ బ్యూరో సభ్యులుగా కాలేదని ఇది ఒకే ఒక్క జనార్దన్ రెడ్డికే సాధ్యమైందని అదృష్టం ఆయనకే దక్కిందని బాలనాగన్న కొనియాడారు అంతేకాకుండా నియోజకవర్గంలోని మండల కేంద్రాలలో డ్రైనేజ్ వ్యవస్థను శాశ్వత పరిష్కార దిశగా చేస్తూ వస్తున్నారని అంతే కాకుండా షాది ఖానా నిర్మాణం పూర్తయిందని ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో అభివృద్ధి బాటలో అడుగులు వేస్తూ మన నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉన్నతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి మన మంత్రివర్యులు శ్రీ బీసీ జనార్దన్ రెడ్డి కష్టపడుతున్నారని ఆయన కొనియాడారు. శాసనసభ్యులుగా,, రాష్ట్ర మంత్రిగా, పొలిట్ బ్యూరో సభ్యునిగా, ఇంత బరువైన బాధ్యతలను అప్పజెప్పిన మన తెలుగుదేశం పార్టీ అధినేత అయిన నాలుగోసారి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, బనగానిపల్లి నియోజకవర్గం తరఫున మరియు నంద్యాల జిల్లా తరఫున మేము ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొరియర్ మద్దిలేటి, బిజినవేముల నాగేంద్ర కలుగోట్ల నాగన్న, కోవెలకుంట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అగ్రహారం ఆంజనేయ స్వామి ముఖద్వారం ప్రారంభం



హోళగుంద, జూలై 14, ప్రజా జ్యోతి న్యూస్ – హొళగుంద మండల కేంద్రం శివారులోని అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయానికి వెళ్లే రహదారిలో ఎల్ఎల్సి దిగువ కాలువకు అనుకొని నూతనంగా నిర్మాణం చేపట్టిన ముఖద్వారాన్ని మంగళవారం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించినట్లు భక్తులు తెలియజేశారు. ఈ సందర్భంగా భక్తులు అగ్రహారం ఆంజనేయస్వామి మాజీ కమిటీ చైర్మన్ సింధువాళం కృష్ణప్ప, ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ పంపాపతి, సింగల్ విండో డైరెక్టర్ దుర్గయ్య, రమేష్ రెడ్డి, ఎర్రిస్వామి మాట్లాడుతూ అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే భక్తులకు సూచికగా ముఖద్వారాన్ని భక్తుల సహకారంతో సుమారు 7 లక్షల రూపాయలు వెచ్చించి ముఖద్వారా నిర్మాణ పనులను పూర్తిచేయడం జరిగిందన్నారు. అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కచ్చపీ కళాక్షేత్రానికి అంతర్జాతీయ గుర్తింపు

– సంగీత సాహిత్య సాంస్కృతిక సేవలకు గౌరవ డాక్టరేట్ గుర్తింపు





ఆమదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్:భారతీయ సంగీతం సాహిత్యం వైదిక సాంప్రదాయాలు ,సాంస్కృతిక విలువల పరిరక్షణలో విశిష్ట సేవలందిస్తున్న శ్రీ కచ్చపీ కళాక్షేత్రం మరో అరుదైన గౌరవాన్ని సొంతం చేసుకుంది. సంస్థ నిర్వహిస్తున్న సంగీత సాహిత్య వైదిక సాంస్కృతిక కార్యక్రమాలకు గుర్తింపుగా న్యూ ఢిల్లీకి చెందిన ఏం.బి.ఆర్ ఇంటర్నేషనల్ విశ్వవిద్యాల యం ప్రతిష్ఠాత్మక గౌరవ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు బంకుపల్లి శ్రీరామ చంద్ర మూర్తి శర్మ ప్రధాన కార్యదర్శి బంకుపల్లి దుర్గా శ్రీనివాస్ శర్మలకు డివోషనల్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ ,మ్యూజిక్ ఆర్టిస్ట్ విభాగంలో డాక్టరేట్ ను అందజేశారు. హర్యానా నేషనల్ ఎగ్జిక్యూటివ్ ప్రొఫెసర్ డాక్టర్ సింగ్ , న్యూయార్క్ రెడ్ క్రాస్ అసిస్టెంట్ కమీషనర్ డాక్టర్ రాజేంద్ర శైని చేతులమీదుగా ఈ పురస్కారాన్ని ప్రదానం చేయడం విశేషం. 2010 స్థాపించబడ్డ శ్రీ కచ్చపీ కళాక్షేత్రం గత 16 సంవత్సరాలుగా శ్రీకాకుళం జిల్లాలో సంగీత సేవను నిరంతరంగా కొనసాగిస్తుంది. బంకుపల్లి కుటుంబం ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సంస్థ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందించాలనే లక్ష్యంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖుల సంగీత కచేరీలు హరికథలు శతావధానాలు నామ సంకీర్తనలు పురాణిక నాటకాలు కూచిపూడి నృత్య ప్రదర్శనలు వంటి అనేక సంస్కృతిక కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. అదనంగా విద్యార్థుల కోసం ప్రముఖ సంగీత విద్వాంసులతో ప్రత్యేక ఉపన్యాసాలు కార్యశాలలు ఏర్పాటు చేస్తూ సంగీత విద్యాభివృద్ధికి విశేషంగా తోడ్పడుతున్నారు.ఈ గౌరవ డాక్టరేట్ తో శ్రీ కచ్చపీ కళాక్షేత్రం చేస్తున్న సంస్కృతిక సేవలకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు లభించినట్లు కళారంగ ప్రముఖులు అభినందించారు.

## విద్యార్థినీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన యస్.ఐ మల్లికార్జున రెడ్డి



కోవెలకుంట్ల:జులై=14 (ప్రజాజ్యోతి మంగ్లవారం కోవెలకుంట్లలో గర్ల్స్ హైస్కూల్ నందు విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం యస్ ఐ మల్లికార్జున రెడ్డి కల్పించడం జరిగింది ఇందులో భాగంగా పోక్సో చట్టం పైన, బాల్య వివాహాల పైన మరియు ట్రాఫిక్ రూల్స్ పైన హెల్మెట్ వాడకం గురించి అలాగే సైబర్ నేరాల గురించి అవగాహన అనేది కల్పించడం జరిగింది. అంతే కాకుండా శక్తి ఎపిపి డయల్ 112, సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 గురించి అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది.

## నేడు బ్రహ్మంగారిమఠం మండల సర్వసభ్య సమావేశం





బ్రహ్మంగారిమఠం – ప్రజా జ్యోతి జూలై 14 మండల కేంద్రంలోని నేడు అనగా బుధవారం బి.మఠం ఎంపీపీ చిలేకాంపల్లె వీరనారాయణరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ వీరనారాయణరెడ్డి తెలియజేశారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని ఎంపీటీసీలు,ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని ఆయన తెలియజేశారు.

## నేల బెలుం మల్లేశ్వర స్వామి ఆలయానికి రూ , 10,000 వేల రూపాయలు విరాళం.



బనగానపల్లె (కొలిమిగుండ్ల) (ప్రజాజ్యోతి :జూలై=14 కొలిమిగుండ్ల మండలంలోని బందర్లపల్లె గ్రామంలో వెలిసిన నేల బెలుం మల్లేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం మదనంతపురం గ్రామ వాస్తవ్యులు కాంచాని జయరామి రెడ్డి రూ.10,000 వేల రూపాయల నగదును మంగళవారం అందజేసినట్లు ఆలయ కమిటీ .యాతం కళ్యాణ్ రెడ్డి. తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఈ విరాళం ఉపయోగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బందార్లపల్లె రఘురాము. మదనంతపురం లక్ష్మీకాంత .భక్తులు. పాల్గొన్నారు.

# జనసేన పార్టీ సీనియర్ నాయకులు ,మాధురి విద్యాసంస్థల అధినేత కడారి తమ్మయ్య నాయుడు వారసుడు డియంగ్ అండ్ డైనమిక్ తమ్మయ్య కౌశిక్ పుట్టినరోజు వేడుకలు!





### విద్యాసంస్థల సిబ్బంది, ప్రముఖుల శుభాకాంక్షల వెల్లువ!

**కాకినాడ జిల్లాగొల్లప్రోలు (ప్రజా జ్యోతి) (ప్రతినిధి. బోర శివారెడ్డి.)** మాధురి విద్యాలయ పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కడారి తమ్మయ్య నాయుడు కుమారుడు కౌశిక్ పుట్టినరోజు వేడుకలు మంగళవారం పాఠశాల ఆవరణలో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. పాఠశాల ఉపాధ్యాయ బృందం అంతా కలిసి కౌశిక్‌కు ముందస్తు సమాచారం లేకుండా, ఊహించని విధంగా ఒక ప్రత్యేకమైన సర్ప్రైజ్ వేడుకను ప్లాన్ చేయడం ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది.



### ఘనంగా కేక్ కటింగ్.. శుభాకాంక్షల జల్లు

మంగళవారం ఉదయం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అంతా ఒకచోటకు చేరి కౌశిక్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన చేత పుట్టినరోజు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణ అంతా పుట్టినరోజు శుభాకాంక్షల నినాదాలతో, చప్పట్లతో మారుమోగింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయనకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

వేడుకలో భాగంగా ఉపాధ్యాయ బృందం కౌశిక్‌ను శాలువాతో కప్పి, పూలమాలలు వేసి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఆయనపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, కౌశిక్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆకాంక్షించారు.

### ఆయురారోగ్యాలు కలగాలని ఆశీస్సులు

కౌశిక్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ఉపాధ్యాయులు ఆయనకు ప్రత్యేక బహుమతులను, జ్ఞాపికలను అందజేశారు. ఈ వేడుకలో పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కౌశిక్‌కు తమ హృదయపూర్వక ఆశీస్సులు, అభినందనలు తెలియజేశారు. ఈ సర్ప్రైజ్ వేడుక పట్ల కౌశిక్ మరియు ఆయన కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు




**కాకినాడ (ప్రజా జ్యోతి)** జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్ ని నో ప్రభావం వల్ల వర్షపాతం సాధారణం కంటే 25% తక్కువగా నమోదైనప్పటికీ,ఉప ముఖ్య మంత్రి వర్యుల ఆదేశాల మేరకు సాగునీటి సరఫరాకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఏలేరు రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఉన్న 8.68 టీఎంసీల నీటిని గోదావరి పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఆగ్మెంట్ చేస్తూ,జూలై 19వ తేదీ నుండి ఏలేరు కింద ఉన్న 53 వేల ఎకరాల ఆయకట్టుకు పూర్తి స్థాయిలో సాగునీటి విడుదల ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.పీబీసీ, పిఠాపురం బ్రాంచ్ కెనాల్ కింద ఉన్న 20 వేల ఎకరాలకు ఇప్పటికే నీటి సరఫరా మొదలైందని ,సామర్లకోట వద్ద ప్రస్తుతం అందుతున్న 300 క్యూసెక్స్ నీటిని మరింత పెంచి,శివారు ప్రాంతాలకు నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.జిల్లాలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన ఎరువుల కొరత ఎక్కడా లేదని,సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు వార్తలను రైతులు నమ్మవద్దని కలెక్టర్ కోరారు.జిల్లాకు ఈ ఖరీఫ్ మొత్తానికి 57,920 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా,ఇప్పటికే 40,749 మెట్రిక్ టన్నులను సరఫరా చేశామన్నారు.ముఖ్యంగా జూలై నెల యూరియా అవసరం 16,943 మెట్రిక్ టన్నులు కాగా, అంతకంటే అదనంగా 21,034 మెట్రిక్ టన్నులను ఇప్పటికే రైతులకు పంపిణీ చేశామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రవేశపెట్టిన 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్స్' (ఎఫ్‌ఎఫ్‌ఎస్) మొబైల్ యాప్ ద్వారా జిల్లాలో ఎరువుల పంపిణీ విజయవంతంగా జరుగుతోందని,యాప్ వాడకంపై అనుమానాలుంటే ఆర్‌ఎస్‌కే సిబ్బంది లేదా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను సంప్రదించాలని సూచించారు. కౌలు రైతులకు కూడా ఎటువంటి ఇబ్బంది లేకుండా యూరియా అందజేస్తున్నామని, రైతులు ఎరువులను ఎంఆర్‌పీ ధరల కంటే ఎక్కువకు కొనుగోలు చేయవద్దని,ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. అలాగే రైతులు డీఏపీకి ప్రత్యామ్నాయంగా టీఎస్‌పీ (ట్రై సూపర్ ఫాస్ఫేట్) వాడాలని కోరారు.

# కౌతాళం నుండి మెలిగనూరు వరకు భారీ జనం మధ్య తిక్కారెడ్డి పర్యటన

**కౌతాళం,జులై 14 ప్రజా జ్యోతి** కౌతాళం మండలం మేలిగనూరు గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలకుర్తి తిక్కా రెడ్డి మంగళవారం దర్శించుకున్నారు.ఆలయానికి విచ్చేసిన తిక్కా రెడ్డికి అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.వేద పండితులు ఆశీర్వచనం అందించారు.శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనానంతరం పాల్తూరు తాతగా భక్తులచే పిలవబడే శ్రీ శ్రీ శ్రీ చెన్న వీర శివాచార్యుల స్వామివారిని తిక్కా రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా స్వామివారికి పూలమాల వేసి, శాలువాతో సత్కరించి నమస్కరించారు.శ్రీ చెన్న వీర శివాచార్యుల స్వామివారు తిక్కా రెడ్డిని ఆశీర్వదిస్తూ, ప్రజాసేవలో నిమగ్నమై ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉరుకుంద ఈరన్న మాజీ





ట్రస్ట్ బోర్డ్ చైర్మన్లు చెన్న బసప్ప, మరియు బాపూరం శివ మోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, సతీష్ చౌదరి,రమేష్ గౌడ్,ఉరుకుంద కొట్రేష్ గౌడ్,కాశీ విశ్వనాథ్, కుంటనహాళ్ దొడ్డన్న గౌడ్, కురుగోడప్ప,రవి, కోసిగి భరద్వాజ్ శెట్టి, దుబ్బిరెడ్డి,కొండగైని వీరారెడ్డి, సాత్నూర్ వడ్డే మంజునాథ్, ఉల్లిగయ్య,ఎరిగేరి శేఖర్, కౌతాళం మండలం సెక్రెటరీ నాగిరెడ్డి,సులేకేరి హనుమంత రెడ్డి, శివరాం రెడ్డి,చిన్న హనుమంతు,కావలి వీరప్ప,శివప్ప గౌడ్, కుంభలూరు మాజీ సర్పంచ్ వీరేష్, ముఖ్యమైన నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు,పాల్గొన్నారు.

## ఘనంగా మాచాని డా సోమనాథ్ 43వ పుట్టినరోజు వేడుకలు



**ఎమ్మిగనూరు జులై 14(ప్రజాజ్యోతి ):** స్థానిక పట్టణంలోని పట్టణ అభివృద్ధికి మారుపేరు గా మాచాని సోమప్ప ఆయన చేసినటువంటి సేవలు ప్రజలు మరువలేనివి వారి కుటుంబంలో మనవడు రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మాచాని సోమనాథ్ 43వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసుకుని స్వీట్స్ పంచుకుని వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మాచాని సోమప్ప మెమోరియల్ ట్రస్ట్ సభ్యులు డా మాచాని సోమనాథ్ ఆధ్వర్యంలో జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ కర్నూలు వారి సహకారంతో స్థానిక మాచాని సోమప్ప మెమోరియల్ హాలులో ఉచిత మెగా వైద్య శిబిరం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరంలో జెమ్ కేర్ కామినేని హాస్పిటల్ కర్నూలు వారి వైద్య బృందం చంద్రశేఖర్ (వీణ), ఐతీ రాఘవేంద్ర చెరుకూరు, ఐతీ వరప్రసాద్, ఐతీ ప్రశాంత్, శ్వేత శశికళ గార్లతో కలిసి కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలతో మమేకమై ఒక డాక్టర్ గా వారికి వైద్యసేవలు అందించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసామన్నారు.ఈ కార్యక్రమం లో తారకేశ్వర్, చింటూ, పట్టణ ప్రజల తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి పంటల బీమా నమోదు ప్రారంభం..

**రైతులు గడువులోపు నమోదు చేసుకోవాలి: మండల వ్యవసాయాధికారి ఈశ్వర్ రెడ్డి**




**సి.కె.దిన్నె, ప్రజాజ్యోతి జూలై 14:** ఖరీఫ్--2026 సీజన్‌కు సంబంధించిన ప్రధాన మంత్రి పంటల బీమా, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాల నమోదు ప్రక్రియ ప్రారంభమైనందున మండలంలోని రైతులందరూ గడువులోపు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఈశ్వర్ రెడ్డి సూచించారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా అప్పరాజుపల్లి, గోపులాపురం గ్రామాల్లో రైతులకు పంటల బీమాపై అవగాహన కల్పించారు.రైతులు తాము సాగు చేసిన నోటిఫైడ్ పంటలకు సమీపంలోని మీ సేవ కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. రుణగ్రహీత రైతులు బ్యాంకుల ద్వారా, రుణాలు పొందని రైతులు మీ సేవ కేంద్రాల ద్వారా ప్రీమియం చెల్లించవచ్చన్నారు. అలాగే రైతులు స్వయంగా జాతీయ చెల్లింపుల సంస్థ పోర్టల్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు.నమోదు కోసం ఆధార్ కార్డు, బ్యాంకు పాస్‌బుక్, పట్టాదారు పాస్‌బుక్, రైతు స్వీయ ధృవీకరణ పత్రం, ఆధార్‌కు అనుసంధానమైన మొబైల్ నంబర్ తప్పనిసరిగా సమర్పించాలని సూచించారు.వరి పంటకు ఆగస్టు 15 వరకు, వరి మినహా ఇతర నోటిఫైడ్ పంటలకు జూలై 31 వరకు, వాతావరణ ఆధారిత పంటల బీమా పథకానికి జూలై 15 వరకు గడువు ఉందని తెలిపారు. గడువులోపు నమోదు పూర్తి చేసుకుని పంటలకు బీమా రక్షణ పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## శంఖవరంలో శరవేగంగా పారిశుద్ధ్య పనులు..

**శివాలయం సెంటర్‌లో డ్రైనేజీ సమస్యకు తక్షణ పరిష్కారం..**
**రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పర్వత సురేష్ చొరవ,**
**పంచాయతీ కార్యదర్శి అప్పలరాజు వెంటనే స్పందన..**



**శంఖవరం: జూలై 14 (ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రం శంఖవరం గ్రామంలో శివాలయం సెంటర్ వద్ద డ్రైనేజీ పూడికపోవడంతో మురుగునీరు నాలుగు జంక్షన్ కూడలిలోని ప్రధాన రహదారిపైకి చేరి ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షపు నీటితో పాటు డ్రైనేజీ నీరు రోడ్డుపై నిల్వ ఉండటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడటమే కాకుండా, దుర్వాసన వ్యాపించి స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యను స్థానికులు రాష్ట్ర టీడీపీ కార్యదర్శి, అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు పర్వత సురేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి పంచాయతీ కార్యదర్శి అప్పలరాజుకు సమాచారం అందించారు. సమస్య తీవ్రతను గుర్తించిన కార్యదర్శి ఆలస్యం చేయకుండా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని డ్రైనేజీలో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులను చేపట్టించారు.ప్రత్యేకంగా జేసీబీ, పారిశుద్ధ్య కార్మికుల సహాయంతో డ్రైనేజీ మార్గాన్ని పూర్తిగా శుభ్రపరచి మురుగునీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. దీంతో రహదారిపై నిలిచిన నీరు తొలగిపోవడంతో ప్రజలు, వాహన దారులు ఊపిరి పీల్చుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని అధికారులకు స్థానికులు విజ్ఞప్తి చేశారు. సమస్యపై వెంటనే స్పందించి పరిష్కారం చూపిన రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పర్వత సురేష్, పంచాయతీ కార్యదర్శి అప్పలరాజుతో పాటు పారిశుద్ధ్య సిబ్బందిని గ్రామ ప్రజలు అభినందించారు. గ్రామంలో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ఓటర్ల నమోదు ప్రక్రియపై వైకాపా శ్రేణుల సమీక్ష

**ప్రతి అర్హుడికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం: గుర్రంపాటి రమణారెడ్డి, నాగలకుంట్ల వివేక్ రెడ్డి**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జూలై 14 (ప్రజా జ్యోతి)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు (వల్లెరవారిపల్లి) సచివాలయంలో మంగళవారం ఓటర్ల సంక్షిప్త సవరణ ప్రక్రియపై బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగ కమిటీ కార్యదర్శి గుర్రంపాటి రమణారెడ్డి, వైకాపా యువజన నాయకుడు, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ నాగలకుంట్ల వివేక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా 3వ వార్డు సచివాలయం పరిధిలోని 254, 255, 256 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటర్ల సవరణ ప్రక్రియను వారు క్షుణ్ణంగా సమీక్షించారు. అనంతరం గుర్రంపాటి రమణారెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటరు హక్కు అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా బూత్ స్థాయి ఏజెంట్లు అత్యంత అప్రమత్తంగా పని చేయాలని సూచించారు. ప్రతి ఓటరుకూ న్యాయం జరిగేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గొత్తల రమణయ్య, గనుమంత వెంకట సుబ్బయ్య, నాగలకుంట్ల రామచంద్రారెడ్డి, వెంకటరెడ్డి, బెల్లం సుబ్బారెడ్డి, నరసింహ, కృష్ణ, అనకర్ల యంగయ్య, శ్రీను, ఓబుగల్ల శ్రీనులతో పాటు బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కన్నుమూత

## పదవుల కంటే ప్రజల హక్కుల కోసం పోరాడిన నాయకుడు"ముద్రగడ పద్మనాభం

**శంఖవరం జులై 14 (ప్రజా జ్యోతి న్యూస్)** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం హైదరాబాద్ సింధు హాస్పిటల్ లో మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఆయన మరణ వార్త రాష్ట్ర రాజకీయ వర్గాలను, కాపు సామాజిక వర్గాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.జననం మరియు కుటుంబ నేపథ్యం ముద్రగడ పద్మనాభం 1953 జనవరి 22 న కాకినాడ జిల్లా కిర్లంపూడి గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి వీర రాఘవరావు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా సేవలందించారు. చిన్ననాటి నుంచే ప్రజాసేవ, రాజకీయాలపై ఆసక్తితో ఎదిగారు.

**రాజకీయ ప్రస్థానం**

– 1978 లో జనతా పార్టీ తరఫున ప్రత్తిపాడు నుంచి ఎమ్మెల్యేగా రాజకీయ అరంగేట్రం. – 1983, 1985 లలో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా విజయం. – మొత్తం 4 సార్లు ఎమ్మెల్యే ఒకసారి లోక్‌సభ సభ్యుడు గా పనిచేశారు. – ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పలు శాఖలు నిర్వహించారు. – 1999లో కాకినాడ లోక్‌సభ నుంచి ఎంపీగా ఎన్నికై ప్రజా సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తారు. కాపు ఉద్యమ నాయకుడిగా ముద్రగడ పేరు రాష్ట్రవ్యాప్తంగా మారుమోగడానికి కారణం కాపు రిజర్వేషన్ ఉద్యమం. కాపులను బీసీ జాబితాలో చేర్చాలని దాదాపు రెండు దశాబ్దాల పాటు నిరాహార దీక్షలు, సభలు, ఆందోళనలు చేశారు. 2016 లో చేపట్టిన నిరాహార దీక్ష రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చకు దారితీసింది. 2020 లో ఆరోగ్య, ఆర్థిక కారణాల వల్ల ఉద్యమం నుంచి తప్పుకుంటు న్నట్లు ప్రకటించారు.

**తాజా రాజకీయాలు**

2024 లో కుమారుడు గిరిబాబుతో కలిసి వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. అదే ఏడాది తన పేరును "ముద్రగడ పద్మనాభం" నుంచి "ముద్రగడ పద్మనాభ రెడ్డి"లిగా మార్చుకుని రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యారు.

**వ్యక్తిత్వం**

నేరుగా మాట్లాడే నాయకుడిగా, సామాజిక అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తిగా, తూర్పు గోదావరి రాజకీయాల్లో ప్రభావవంతమైన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన మరణంతో రాష్ట్రం ఒక ప్రజా ఉద్యమ నాయకుడిని కోల్పోయింది. కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి,




# పిఠాపురంలో వైభవంగా మరిడమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ

**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** పిఠాపురం పట్టణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీ మరిడమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రతిష్ఠాపన మహోత్సవానికి పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఆయనకు ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు, అర్చకులు పూర్ణకుంభంతో, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు.

**ప్రత్యేక పూజలు – తీర్థప్రసాదాల వితరణ**

అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే వర్మ పాల్గొన్నారు. నూతనంగా ప్రతిష్ఠించిన మరిడమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆయన మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం వేద పండితులు ఆయనకు





ఆశీర్వచనాలు పలకగా, ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేసి గౌరవించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ ప్రకటించారు. ఆలయ కమిటీ సభ్యులతో మాట్లాడి, భవిష్యత్ నూతన నిర్మాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులకు రూ. 25,000 నగదును విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.మరిడమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని ఆలయ పరిసర ప్రాంతాలను విద్యుత్ దీపాలు, రంగురంగుల పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పిఠాపురం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రముఖులు, పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం కన్నుమూత

**– సంతాపం వ్యక్తం చేసిన మాజీ సభాపతి తమ్మినేని సీతారాం**

**ఆముదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్ :**మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అకాల మరణం పట్ల ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభాపతి ,వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ముద్రగడ మృతి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు, ముఖ్యంగా గోదావరి జిల్లాలకు , కాపు సమాజానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. తన 45 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో గోదావరి జిల్లాల నుండి ముద్రగడ చూపిన నాయకత్వ పటిమ అద్భుతమైనదని కొనియాడారు.నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా, కాకినాడ నుండి ఒకసారి ఎంపీగా ఇలా తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఉన్నతమైన పదవులను అధిరోహించి ప్రజాసేవ చేసిన ధన్యజీవి ముద్రగడ అని శ్లాఘించారు. పదవుల కంటే కూడా దశాబ్దాల పాటు కాపు సమాజానికి బీసీ హోదా కోసం రాజీపడని పోరాటం చేసిన ఉద్యమ శిఖరంగా ఆయన చరిత్రలో నిలిచిపోతారని తమ్మినేని గుర్తుచేసుకున్నారు.వ్యక్తిగత జీవితంలో నిజాయితీ, మ్మిన సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పోరాడే తత్వం, ఇచ్చిన మాట కోసం నిలబడే నైజం కలిగిన ఒక విలక్షణ నాయకుడిని రాష్ట్రం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ



సభ్యులకు, అభిమానులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని తమ్మినేని సీతారాం ఆకాంక్షించారు.

# ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) గడువును మూడు నెలలు పొడిగించాలి

**అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ నాగమణి గారికి వినతి**

**బేతంచెర్ల: జూలై 14,(ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో అనేక లోపాలు చోటుచేసుకుంటున్నాయని, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగిపోయే ప్రమాదం ఉందని సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్. యన్న ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియ గడువును మరో మూడు నెలలపాటు పొడిగించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ తాసిల్దార్ నాగమణి గారికి వినతిపత్రం అందజేసి అనంతరం భార్గవ్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఓటు హక్కును పరిరక్షించడం ఎన్నికల సంఘం ప్రధాన బాధ్యత అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాల నుంచి తొలగిపోతున్నాయనే ఫిర్యాదులు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్నాయని, మరణించినవారి పేర్లు, నకిలీ ఓటర్లను తొలగించడం అవసరమే అయినప్పటికీ, ఆ పేరుతో నిజమైన ఓటర్ల హక్కులు దెబ్బతినకూడదన్నారు. గడువు ముగిసేలోపు నమోదు ప్రక్రియ పూర్తి చేయలేని వేలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, ఆన్‌లైన్ ద్వారా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించిన వారికి కూడా సరైన సమాచారం అందడం లేదని, సాంకేతిక సమస్యల కారణంగా దరఖాస్తుల స్థితి తెలియని పరిస్థితి నెలకొన్నదన్నారు. ఆధార్, ఎపిక్ వివరాల్లో స్వల్ప వ్యత్యాసాలు ఉన్నా దరఖాస్తులు నిలిచిపోతున్నాయని, చాలా చోట్ల బీఎల్‌వోలు ఇంటింటికి వెళ్లి ఫారాలు అందించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటరు జాబితాల సవరణ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాలన్నారు. రాజకీయ ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఇప్పటికీ ఎన్యూమరేషన్ ప్రక్రియ పూర్తికాకపోవడం ఆందోళనకరమని, ప్రజలకు సరైన అవగాహన కల్పించి నమోదు ప్రక్రియ పూర్తి చేసేందుకు ఎస్ఐఆర్ గడువును మరో మూడు నెలలు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా.తిరుమలేష్, డి.దస్తగిరి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మధు, సీపీఐ నాయకులు ఎల్లక్రిష్ణ, గోపి, ఉదయ్, శివ, దేవరాజు, ఖదీర్, మధుశేఖర్ లు పాల్గొన్నారు.



## నాటు సారా తయారీకి ఉపయోగించే 600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ఎస్సై టి రామకృష్ణ



**తాళ్లపూడి ,జూలై 14, ప్రజాజ్యోతి న్యూస్** నాటు సారా తయారీని అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన ప్రత్యేక దాడుల్లో 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ తెలిపారు అన్నదేవరపేట పంచాయతీ పరిధి లోగల సూరయ్యపేట గ్రామ శివారులో కాలువ సమీపంలో సారా కాస్తున్నారని రాబడిన విశ్వసనీయ సమాచారం మేరకు స్టేషన్ సిబ్బందితో కలిసి నాటు సారా తయారీకి ఉపయోగించే 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నాటు సారా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాటు సారాకు బానిస కాకుండా ఉండేందుకు నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా నిరంతరం దాడులు చేస్తామని తయారీ గురించి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం" అని అన్నారు

## విశాఖ పర్యటనలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి

**– కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం**

**విశాఖపట్నం ,ప్రజాజ్యోతి న్యూస్:** విశాఖ బోటు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన మత్స్యకారుల కుటుంబాలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంగళవారం నాడు పరామర్శించారు. ఈ మేరకు విశాఖపట్నం పర్యటనలో భాగంగా ఉన్న జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ మాజీ స్పీకర్,వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి బొత్స తమ్మినేని లను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



వీరితో పాటు జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి గుమ్మడి రాంబాబు ,వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డోన్‌లో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి





**డోన్: జూలై14,(ప్రజా జ్యోతి )** డోన్ పట్టణంలోని క్లబ్ హౌస్ ప్రాంగణంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు నంద్యాల జిల్లా ఎంపీ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో, బసవతారక్ ఇండో--అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రాయలసీమ ఫౌండేషన్ సహకారంతో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ (స్క్రీనింగ్) శిబిరాన్ని ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నియంత్రించి సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు.ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ముందుకు వచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని ఎమ్మెల్యే సూచించారు.ప్రజారోగ్య పరిరక్షణలో బసవతారక్ ఇండో--అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థలు భాగస్వామ్యం కావడం అభినందనీయమని ఆయన అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన ప్రతి కార్యక్రమానికి తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## మంచూరు ఆధ్వర్యంలో ఘనంగా టీడీపీ యువనేత కొంకుల రవి జన్మదిన వేడుకలు

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ జులై 14 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొంకుల రవి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో కొంకుల రవి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంచూరు సూర్య నారాయణ రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని



ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని రవికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# మధ్యతరగతి మందహాసాలు

శ్రీకాంత్, లయ నాయకానాయికలుగా రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మిస్టర్ మిడిల్‌క్లాస్'. జి.నాగేశ్వర రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకు రానుంది. మంగళవారం ట్రైలర్‌ను ఆవిష్కరించడంతో పాటు ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ దర్శకులు వి.వి.వినాయక్, దశరథ్, రచయిత కోన వెంకట్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ .. మధ్యతరగతి కష్టాలను వినోదాత్మకంగా ఈ సినిమాలో చూపించారన్నారు. ఇందులో నటించిన ప్రతీ ఆర్టిస్టుతో గతంలో తాను సినిమాలు చేశానని, మళ్లీ వారందరితో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పాత రోజులను గుర్తుకు తెచ్చిందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సినిమాలో తాను వెంకటేశ్వరస్వామి పాత్రను పోషించడం అదృష్టంగా భావిస్తున్నానని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఈ సినిమాతో శ్రీకాంత్ బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టబోతున్నారని, రాజేంద్రప్రసాద్ పాత్ర వెన్నెముకలా నిలిచిందని, ఆద్యంతం హాస్యభరితంగా సినిమా ప్రేక్షకుల్ని అలరిస్తుందని దర్శకుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు

# చెన్నైకి మకాం మార్పు

కమల్‌హాసన్ ముద్దుల తనయ శృతిహాసన్ చెన్నైలో కొత్త ఇంటిలోకి అడుగుపెట్టింది. గృహ ప్రవేశానికి సంబంధించిన ఫొటోలను తన సోషల్‌మీడియా ఖాతాల ద్వారా పంచుకుంది. దాదాపు 40కోట్ల వ్యయంతో తన అభిరుచికి తగినట్లు శృతిహాసన్ ఇంటిని డిజైన్ చేసుకుందట. సోమవారం జరిగిన గృహ ప్రవేశ వేడుకలో ఆమె సోదరి అక్షరహాసన్‌తో పాటు కొద్దిమంది స్నేహితులు పాల్గొన్నారు. కెరీర్ ఆరంభం నుంచి దాదాపు పదిహేనేళ్లుగా ముంబయిలో నివాసం ఉంటున్నది శృతిహాసన్. అయితే గతకొంతకాలంగా బాలీవుడ్‌లో ఈ భామకు అవకాశాలు తగ్గాయి. వ్యక్తిగత జీవితంలో కూడా ఒడిదుడుకులు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులకు దగ్గరగా ఉండాలనే ఉద్దేశ్యంలో తిరిగి చెన్నైకి మకాం మార్చిందని అంటున్నారు. ఇక నుంచి దక్షిణాది సినిమాలకే ప్రాధాన్యం ఇవ్వాలనే నిర్ణయం కూడా ఈ భామ చెన్నైకి షిఫ్ట్ కావడానికి ఓ కారణమని చెబుతున్నారు. ఇటీవలే 'పెద్ది' సినిమాలో ఐటెం సాంగ్‌లో మెరిసిన ఈ సొగసరి ప్రస్తుతం దుల్కర్ సల్మాన్‌తో కలిసి 'ఆకాశంలో ఒక తార' చిత్రంలో నటిస్తున్నది.





# అతిథి పాత్రకు 15కోట్లు?

పారితోషికాల విషయంలో హీరోలతో పోటీపడుతూ తగ్గేదేలే అంటున్నారు అగ్ర కథానాయికలు. ఒకప్పుడు స్టార్ హీరోయిన్స్ రెమ్యునరేషన్ కూడా రెండుమూడు కోట్లకు మించేది కాదు. కానీ ఇప్పుడు సినీ వ్యాపార సమీకరణాలు మారిపోయాయి. పాన్ ఇండియా ట్రెండ్‌తో పాటు నాయికా ప్రాధాన్యం ఉన్న చిత్రాలకు ఆదరణ పెరగడంతో హీరోయిన్స్ సైతం భారీ పారితోషికాలను డిమాండ్ చేస్తున్నారు. దక్షిణాదితో పాటు హిందీలో అగ్ర కథానాయికలు పదికోట్లకు పైగా రెమ్యునరేషన్ అందుకోవడం సాధారణంగా మారింది. అయితే బాలీవుడ్ భామ అలియాభట్ అతిథి పాత్రకోసమే 15కోట్ల రెమ్యునరేషన్ స్వీకరించి ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారింది. హిందీ సూపర్‌హిట్ హారర్ ఫిల్మ్ 'తుంబాడ్'కు సీక్వెల్ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. సోహమ్‌షా హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి అనిల్ బార్వే దర్శకుడు. ఇందులో అలియా కీలకమైన అతిథి పాత్రను పోషిస్తున్నది. కేవలం పదినిమిషాల నిడివిగల ఈ పాత్ర కోసం మేకర్స్ అలియాభట్‌కు 15 కోట్ల రెమ్యునరేషన్‌ను ఆఫర్ చేశారని తెలిసింది. పాన్ ఇండియా స్థాయిలో అలియాభట్‌కు ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని ఆమె కోరినంత పారితోషికాన్ని ఇచ్చారని బాలీవుడ్ ట్రేడ్‌వర్గాల్లో వినిపిస్తున్నది. త్వరలో ఈ సినిమా సెట్స్‌లో అలియాభట్ జాయిన్ కానుంది. ఈ సీక్వెల్‌లో నవాజుద్దీన్ సిద్ధికీ సైతం ఓ హీరోగా నటిస్తున్నారు. డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.



# పోలీస్ పాత్రలో కొత్త సినిమా?

'కేజీఎఫ్' ఫ్రాంఛైజీతో దేశవ్యాప్తంగా మంచి పాపులారిటీ సంపాదించుకున్నారు కన్నడ అగ్ర హీరో యశ్. ఆయన తాజా చిత్రం 'టాక్సిక్' ఆగస్ట్ 26న ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు బాలీవుడ్ 'రామాయణ'లో కూడా యశ్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత యశ్ చేయబోయే ప్రాజెక్ట్ ఏంటన్నది ఆసక్తికరంగా మారింది. తాజా సమాచారం ప్రకారం 'సప్త సాగరదాచే ఎల్లో' (తెలుగులో 'సప్తసాగరాలు దాటి') చిత్రంతో కన్నడంలో మంచి గుర్తింపును సంపాదించుకున్నారు దర్శకుడు హేమంత్ ఎమ్ రావ్. ఆయన దర్శకత్వంలో యశ్ తన తదుపరి సినిమా చేయబోతున్నారని కన్నడ ఫిల్మ్‌వర్గాల్లో వినిపిస్తున్నది. ఇందులో యశ్ పోలీస్ పాత్రలో కనిపించబోతున్నారని, సామాజిక అంశాల చుట్టూ అల్లుకున్న ఈ కథలో ఆయన ఫెరోషియస్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో కరణ్‌జోహార్ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారని తెలిసింది. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,